E-Paper.prajagonthukadigital.net

# ప్రజా గొంతుక

సబ్ ఎడిటర్ చింతల మధుకృష్ణ

డిజిటల్ పత్రిక




తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి : 2 బులిటెన్ : 129 (కాంప్లిమెంటరీ కాపీ) 18-3 - 2024 పేజీలు : 14

Digital Edition



## ఆదాయం పెంచుతాం పేదలకు పంచుతాం

-ఇదే ప్రభుత్వ విధానం
- సామాజిక న్యాయానికి తొలి ప్రాధాన్యత
-బతుకమ్మ, బోనాలు వేడుకల్లో ప్లాస్టిక్ పూలు ఉండవు
- విద్యుత్ రంగాన్ని గాడిన పెడుతున్నాం
- వ్యవస్థలోని గంజాయి మొక్కల్ని పెకలిస్తాం
- చేరికలకు తెరిచింది ఒకే గేటు%ా
- ఫోన్‌ట్యాపింగ్‌పై కేంద్రం విచారణకు ఆదేశించాలి
- ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు కావాలంటే దరఖాస్తులు చేసుకోవాల్సిందే%ా
-నిజాంకు నకలు కేసీఆర్ : వందరోజుల పాలనపై మీట్ ది ప్రెస్‌లో సీఎం రేవంత్‌రెడ్డి

-హైదరాబాద్‌బ్యూరో:

రాష్ట్రంలో ఆదాయం పెంచి, పేదలకు పంచడమే తమ ప్రభుత్వ విధానమని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. దానికోసం వ్యవస్థల్ని ప్రక్షాళన చేస్తూ, దుబారాను కట్టడి చేస్తున్నామనీ, అనవసర వ్యయాలు తగ్గిస్తే ఆదాయం పెరిగినట్టేనని తెలిపారు.




'కూటమి' సభలో జన హోరు.. కార్యకర్తల్లో ఉరిమిన ఉత్సాహం

సుమారు మూడువందల ఎకరాల ప్రాంగణం... జాతీయ రహదారిపై అటూఇటూ దాదాపు 20 కిలోమీటర్లు... ఎటు చూసినా జనం జనం... ప్రభంజనం! టీడీపీ– జనసేన – బీజేపీ కూటమి తొలి ఉమ్మడి సభ సూపర్‌హిట్ అయ్యింది. పల్నాడు జిల్లా చిలకలూరిపేట సమీపంలోని బొప్పూడి వద్ద ఆదివారం నిర్వహించిన 'ప్రజాగళం' సభలో జన గర్జన వినిపించింది. ఉదయం నుంచే సభా ప్రాంగణానికి జనం రాక మొదలైంది. మధ్యాహ్నానికే మొత్తం మైదానం నిండిపోయింది. ఆపై జాతీయ రహదారి సైతం కనుచూపు మేర జనసంద్రంగా మారింది. యువకులు వృద్ధులు, మహిళలు, పిల్లలు అన్న తేడా లేకుండా అన్ని వర్గాల వారూ కూటమి పార్టీల జెండాలతో బొప్పూడి వైపు కదిలారు. ఇటు చిలకలూరిపేట, అటు మార్టూరు వరకు రోడ్డంతా జనంతో నిండిపోయింది. వేలాదిమంది సభా ప్రాంగణానికి చేరుకోలేక.. వాహనాల్లోనే ఉండిపోయారు. 2లో



## బీఎస్పీకి ఆర్ఎస్ బైబై

**- మాజీ సీఎం కేసీఆర్‌తో భేటీ**

హైదరాబాద్‌బ్యూరో

బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆ పార్టీకి రాజీనామా చేశారు. ఈ విషయాన్ని ఆయన ఎక్స్ (ట్విటర్) వేదికగా వెల్లడించారు. కొత్త మార్గంలో ప్రయాణించాల్సిన సమయం వచ్చిందనీ, అందుకు పార్టీని వీడటం తప్ప మరో అవకాశం లేకుండాపోయిందని 'ఎక్స్'లో పేర్కొన్నారు. వివరాలు 2లో



# గేట్లెత్తిన కాంగ్రెస్

కారు దిగుతున్న నేతలు
- ఇదే దారిలో ఇంకొంత మంది నేతలు..
- కమలాన్ని దాటుకుంటూ హస్తం గూటికి%ా
- మొన్న జిత్తేందర్‌రెడ్డి, పసునూరు
- నేడు ఎంపీ రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్యే దానం
- గ్రేటర్ హైదరాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు త్వరలో ఖాళీ.!
- ఆ తర్వాత ఒకరికి మంత్రి పదవి
- బీజేపీ ఎంపీ సోయంబాపూరావు కూడా..

హైదరాబాద్:

"మేం గేట్లు తెరిస్తే బీఆర్ఎస్ ఖాళీ అవుతుంది". ఇవి ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి అన్న మాటలు. ఇప్పుడు అన్నంత పని చేశారు. బీఆర్ఎస్ నేతలు కారు దిగి హస్తం గూటికి వరుస కడుతున్నారు. ఒకవైపు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్టుతో బీఆర్ఎస్ నేతలు బాధలో ఉన్నారు. మరోవైపు పాత వారిని కాదని బీజేపీ కొత్త వారికి టికెట్లు ఇచ్చి, పెద్ద పీట వేయడంతో ఆ పార్టీలో అంతర్గత అసంతృప్తి రగులుతున్నది. వివరాలు 2లో




## 37 కార్పొరేషన్లకు ఛైర్మన్ల నియామకం

హైదరాబాద్: అధికారంలోకి వచ్చి 100రోజులకు కాంగ్రెస్ నేతలు ఎంతగానో ఎదురుచూస్తున్న నామినేటెడ్ పదవులను రాష్ట్ర ప్రభుత్వం ఎట్టకేలకు భర్తీ చేసింది. మొత్తం 37 కార్పొరేషన్లకు ఛైర్మన్లను నియమిస్తూ ఈ నెల14వ తేదీనే ప్రభుత్వ ఉత్తర్వులు జారీచేసింది. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీలో చాలామంది ఆశావహులు దరఖాస్తు చేసుకున్నారు. వివరాలు 2లో

## సీఎం విమానంలో సాంకేతిక లోపం



శంషాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో సాంకేతిక లోపంతో సమయానికి బయలుదేరాల్సిన ఇండిగో విమానం ఆలస్యమైంది. ఆదివారం ఎయిర్ పోర్టు నుంచి మధ్యాహ్నం రెండున్నర గంటలకు ముంబాయి వెళ్లాల్సిన ఇండిగో విమానం (6ఈ 5099) ఓవర్ హీట్ సమస్య తలెత్తడంతో ఏసీ సమస్య మొదలై ఆలస్యమైంది. ఈ విమానంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, కాంగ్రెస్ రాష్ట్ర ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ, మంత్రి పొన్నం ప్రభాకర్‌తోపాటు పలువురు ప్రముఖులు ఉన్నారు. అధికారులు స్పందించి సమస్య పరిష్కారించడంతో విమానం ముంబాయికి బయలుదేరింది.

# ప్రజాగళ గర్జన!

## 'కూటమి' సభలో జన హోరు.. కార్యకర్తల్లో ఉరిమిన ఉత్సాహం

సుమారు మూడువందల ఎకరాల ప్రాంగణం... జాతీయ రహదారిపై అటూఇటూ దాదాపు 20 కిలోమీటర్లు... ఎటు చూసినా జనం జనం... ప్రభంజనం! టీడీపీ– జనసేన – బీజేపీ కూటమి తొలి ఉమ్మడి సభ సూపర్‌హిట్ అయ్యింది. పల్నాడు జిల్లా చిలకలూరిపేట సమీపంలోని బొప్పూడి వద్ద ఆదివారం నిర్వహించిన 'ప్రజాగళం' సభలో జన గర్జన వినిపించింది. ఉదయం నుంచే సభా ప్రాంగణానికి జనం రాక మొదలైంది. మధ్యాహ్నానికే మొత్తం మైదానం నిండిపోయింది. ఆపై జాతీయ రహదారి సైతం కనుచూపు మేర జనసంద్రంగా మారింది. యువకులు వృద్ధులు, మహిళలు, పిల్లలు అన్న తేడా లేకుండా అన్ని వర్గాల వారూ కూటమి పార్టీల జెండాలతో బొప్పూడి వైపు కదిలారు. ఇటు చిలకలూరిపేట, అటు మార్టూరు వరకు రోడ్డంతా జనంతో నిండిపోయింది. వేలాదిమంది సభా ప్రాంగణానికి

**చేరుకోలేక.. వాహనాల్లోనే ఉండిపోయారు.**

**బొప్పూడిలో కిక్కిరిసిన సభా ప్రాంగణం**

**హైవేపై కిలోమీటర్ల మేర జనం**

**రాష్ట్రం నలుమూలల నుంచీ రాక**

**ప్రసంగాలకు జోరుగా స్పందన**

**'కూటమి' సభలో**

**ఉరిమిన ఉత్సాహం**

**కిక్కిరిసిన సభా ప్రాంగణం**

**హైవేపై కిలోమీటర్ల కొద్దీ జనం**

**రాష్ట్రం నలుమూలల నుంచీ రాక**

(చిలకలూరిపేట/నరసరావుపేట –

'ప్రజాగళం' సభకు రాష్ట్రం నలుమూలల నుంచీ జనం వచ్చారు. ప్రధానంగా ఉమ్మడి గుంటూరు, ఒంగోలు, నెల్లూరు, కృష్ణా జిల్లాల నుంచి భారీగా తరలి వచ్చారు. బస్సులు, ఆటోలు, ట్రాక్టర్లు, ద్విచక్ర వాహనాలు... ఇలా అందుబాటులో ఉన్న అన్ని రవాణా సాధనాలను ఉపయోగించుకున్నారు. మూడు పార్టీల కార్యకర్తలే కాకుండా సాధారణ ప్రజలు కూడా స్వచ్ఛందంగా కదలిరావడంతో సభా ప్రాంగణం జనసాగరాన్ని తలపించింది. సభకు రెండు కిమీ దూరంలోనే వాహనాలను ఆపేసినా, ఎండను సైతం లెక్క చేయకుండా నడుచుకుంటూ ప్రాంగణం వద్దకు చేరుకున్నారు. ప్రధాని మోదీ, చంద్రబాబు, పవన్ కల్యాణ్ ప్రసంగాలకు ప్రజల నుంచి అద్భుత స్పందన లభించింది. 2014 ఎన్నికల్లో 3పార్టీలు కలసి ఘన విజయం సాధించాయి. ఇప్పుడూ అదే రిపీట్ అవుతుందని అభిమానులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. జగన్‌పై విమర్శలకు జనం నుంచి అనూహ్య స్పందన లభించింది. సైకో జగన్‌ను తరిమికొట్టేందుకు సిద్ధమా... అని అధినేతలు ప్రశ్నించగా లక్షలాది మంది సిద్ధమంటూ దిక్కులు పిక్కటిల్లేలా నినదించారు.

## ఉత్సాహపరిచిన నేతలు

పవన్ కల్యాణ్, నాగబాబు మధ్యాహ్నం 2.30 గంటలకే ప్రాంగణానికి చేరుకుని ఉత్సాహం నింపారు. టీడీపీ యువనేత లోకేశ్, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ 3.30కు వచ్చారు. సభకు వచ్చిన ప్రజలను అలరించేందుకు కళాకారులు రకరకాల కళా రూపాలు ప్రదర్శించారు. డప్పుల నృత్యం, కోలాటం, బాంగ్రా, కిందిరి, రేలా తదితర సంప్రదాయ, గిరిజన కళారూపాలను 3 గంటలపాటు ప్రదర్శించారు. వలంటీర్లు నిరంతరం మంచినీళ్లు, మజ్జిగ ప్యాకెట్లు సరఫరా చేశారు. సభను విజయవంతం చేసేందుకు మూడు పార్టీల నేతలు సమన్వయంతో కృషి చేశారు. తమ శ్రమ ఫలించిందని, 'ప్రజాగళం' సభకు అనూహ్య స్పందన లభించిందని పార్టీల నేతలు హర్షం వ్యక్తం చేశారు.

# గేట్లెత్తిన కాంగ్రెస్

కారు దిగుతున్న నేతలు

- ఇదే దారిలో ఇంకొంత మంది నేతలు..
- కమలాన్ని దాటుకుంటూ హస్తం గూటికి%ౌా
- మొన్న జిత్తేందర్‌రెడ్డి, పసునూరు
- నేడు ఎంపీ రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్యే దానం
- గ్రేటర్ హైదరాబాద్ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు త్వరలో ఖాళీ.!
- ఆ తర్వాత ఒకరికి మంత్రి పదవి
- బీజేపీ ఎంపీ సోయంబాపూరావు కూడా..

హైదరాబాద్:

"మేం గేట్లు తెరిస్తే బీఆర్‌ఎస్ ఖాళీ అవుతుంది". ఇవి ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి అన్న మాటలు. ఇప్పుడు అన్నంత పని చేశారు. బీఆర్‌ఎస్ నేతలు కారు దిగి హస్తం గూటికి వరుస కడుతున్నారు. ఒకవైపు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్టుతో బీఆర్‌ఎస్ నేతలు బాధలో ఉన్నారు. మరోవైపు పాత వారిని కాదని బీజేపీ కొత్త వారికి టికెట్లు ఇచ్చి, పెద్ద పీట వేయడంతో ఆ పార్టీలో అంతర్గత అసంతృప్తి రగులుతున్నది. ఆ రెండు పార్టీలు అంతర్గత ఇబ్బందులను ఎదుర్కొటున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ వ్యూహాత్మకంగా గేట్లెత్తేయడంతో ప్రత్యర్థి పార్టీలకు ఊహించని షాకులు తగులుతున్నాయి. ఈ పరిణామాలు ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమవుతున్నాయి. మొన్న బీజేపీ నేత, మాజీ ఎంపీ జిత్తేందర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ సిట్టింగ్ ఎంపీ పసునూరి దయాకర్ కాంగ్రెస్ గూటికి చేరారు. నిన్న చేవెళ్ల ఎంపీ రంజిత్‌రెడ్డి, గ్రేటర్ హైదరాబాద్‌లో బలమైన బీఆర్‌ఎస్ నేత, ఎమ్మెల్యే దానం నాగేందర్‌లు కాంగ్రెస్ కండువా కప్పుకోవడంతో ఈ చేరికలు ఊపందుకున్నాయి. ఇదే ఊపులో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ఎమ్మెల్యేలు వరదలా వస్తారని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. ఎన్నికలలోపు అందరూ చేరడం పూర్తి కాగానే, గ్రేటర్ నుంచి ఒకరిద్దరికి మంత్రి పదవులు కూడా ఇస్తారనే టాక్ నడుస్తోంది. అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రమంతటా కాంగ్రెస్ గాలి వీచినా, గ్రేటర్ హైదరాబాద్‌లో మాత్రం కాంగ్రెస్‌కు ఎదురు గాలి వీచింది. ఈ లోటు పూడ్చుకునేందుకు చాలా కాలంగా కాంగ్రెస్ ప్రయత్నిస్తున్నది. ఇదిలా ఉండగా, రాష్ట్రంలో 14 సీట్లు గెలువాలనే ఎన్నికల వ్యూహంలో భాగంగానే కాంగ్రెస్ నాలుగు నియోజకవర్గాలకే అభ్యర్థులను ప్రకటించింది. మిగతా 13 నియోజకవర్గాలకు అభ్యర్థులను ప్రకటించకుండా వ్యూహాత్మకంగా ఆపింది. ఇతర పార్టీల నుంచి బలమైన నేతలు వచ్చే అవకాశం ఉండటంతో వారి కోసమే టికెట్లను ఆపిందని ఆ వర్గాలు అంటున్నాయి. బీఆర్‌ఎస్ పార్టీకి చెందిన 26 మంది ఎమ్మెల్యేలు కలిసి కట్టుగా బీఆర్‌ఎస్ ఎల్పీని సీఎల్పీలో విలీనం చేస్తారనే టాక్ వైరల్ అవుతున్నది. అయితే కాంగ్రెస్ పార్టీని నమ్ముకున్న వారు అసంతృప్తికి గురి కాకుండా కాంగ్రెస్ ముందుస్తు చర్యలు చేపట్టింది. అందులో భాగంగానే 37 కార్పొరేషన్లకు చైర్మెన్లను ప్రకటించి జాతరను తలపించింది. అసెంబ్లీ ఎన్నికల సమ యంలో టికెట్ దక్కని నాయకులకు, అనుబంధ సంఘాల నాయకులకు చైర్మెన్ పదవులిచ్చి అసంతృప్తిని చల్లారించింది. త్వరలోనే మరికొంత మందికి కార్పొరేషన్ పదవులు ఇచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇప్పటికే బీఆర్‌ఎస్ 7 సీట్లకు అభ్యర్థులను ఎంపిక చేసింది. ఆ పార్టీ ప్రకటించిన అభ్యర్థుల్లో కూడా చాలా మంది నాయకులు కాంగ్రెస్ వైపు చూస్తున్నారు. చెవెళ్ల నుంచి రంజిత్‌రెడ్డిని ప్రకటించినప్పటికీ ఆయన కాంగ్రెస్‌లో చేరారంటే బీఆర్‌ఎస్ పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. బీజేపీ 15 పార్లమెంటు నియోజక వర్గాలకు అభ్యర్థులను ప్రకటించింది. మరో రెండింటికి ప్రకటించాల్సి ఉన్నది. ఈ క్రమంలో సీటు దక్కని బీజేపీ ఎంపీ సోయంబాపూ రావు కూడా కాంగ్రెస్‌లో చేరే అవకాశం ఉన్నదని పార్టీ నేతలు చెబుతున్నారు. ఎన్నికల దగర్గ పడే కొద్దీ ఈ చేరికలు మరింత ఊపందుకునేలా కాంగ్రెస్ పార్టీ వ్యూహాత్మంగా ముందుకు సాగుతున్నది.

# 37 కార్పొరేషన్లకు చైర్మన్ల నియామకం

హైదరాబాద్: అధికారంలోకి వచ్చి 100రోజులకు కాంగ్రెస్ నేతలు ఎంతగానో ఎదురుచూస్తున్న నామినేటెడ్ పదవులను రాష్ట్ర ప్రభుత్వం ఎట్టకేలకు భర్తీ చేసింది. మొత్తం 37 కార్పొరేషన్లకు చైర్మన్లను నియమిస్తూ ఈ నెల14వ తేదీనే ప్రభుత్వ ఉత్తర్వులు జారీచేసింది. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీలో చాలామంది ఆశావహులు దరఖాస్తు చేసుకున్నారు. నామినేటెడ్ పదవుల జాబితాలో పార్టీలో చురుగ్గా పనిచేసి సేవలందించిన వారిని సీఎం రేవంత్‌రెడ్డి ఈ పదవులకు ఎంపిక చేశారు. ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి కష్టపడి పనిచేసిన వారికి గుర్తింపునిస్తూ పదవులిచ్చారు. త్వరలో జరగనున్న పార్లమెంటు ఎన్నికల్లో వీరు మరింత ఉత్సాహంగా పనిచేయడానికి పదవుల భర్తీ ఉపకరిస్తుందని ఆ పార్టీ భావిస్తోంది. కొందరు నేతలు లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయడానికి టికెట్లు ఆశిస్తున్నారు. టికెట్ ఇవ్వలేకపోయినవారికి కార్పొరేషన్ ఛైర్మన్ పదవులతో సర్దుబాటు చేశారు.

కార్పొరేషన్ నూతన చైర్మన్ల వివరాలు

నూతి శ్రీకాంత్ బీసీ ఆర్థిక సంస్థ

శివసేన రెడ్డి తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ

గుర్ నాథ రెడ్డి పోలీస్ గృహ నిర్మాణ సంస్థ

పటేల్ రమేష్ రెడ్డి పర్యాటక అభివృద్ధి సంస్థ

రాయల నాగేశ్వరరావు వేర్‌హౌస్ కంపెనీ

నెరెల్ శారద మహిళా కమిషన్

ఎన్. ప్రీతమ్ ఎస్సీ కార్పొరేషన్

బెల్లయ్య నాయక్ గిరిజన సహకార సంఘం

రియాజ్ లైబ్రరీ పరిషత్

మెట్టు సాయికుమార్ ఫిషరీస్ కో%--%ఆపరేటివ్ సొసైటీస్ ఫెడరేషన్

జగదీశ్వరరావుజి నీటిపారుదల అభివృద్ధి

జంగా రాఘవరెడ్డి ఆయిల్ ఫెడ్

అనిల్ మైనింగ్ కార్పొరేషన్

జ్ఞానేశ్వర్ విజయ డెయిరీ

ఎం.విజయబాబు స్టేట్ కోఆపరేటివ్ హౌసింగ్ అసోసియేషన్

బంద్రు శోభారాణి మహిళా సహకార అభివృద్ధి సంస్థ

నిర్మల ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్

ఎం. మోహన్ రెడ్డి రాష్ట్ర సహకార సంఘం

ఎస్. అన్వేష్ రెడ్డి విత్తనాభివృద్ధి సంస్థ

కాసుల బాలరాజు ఆగ్రోస్ కంపెనీ

జనక్ ప్రసాద్ కనీస వేతనాల సలహా మండలి

ఎం.వీరయ్య వికలాంగుల సంస్థ

మల్ రెడ్డి రామ్ రెడ్డి రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్

పి. వీరయ్య అటవీ అభివృద్ధి సంస్థ

చల్లా నరసింహ రెడ్డి అర్బన్ ఫైనాన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్

ఎన్. సత్యనారాయణ హస్తకళల సంస్థ

%వీాా%. జబ్బార్ మైనారిటీ ఆర్థిక సంస్థ

కాల్వ సుజాత వైశ్య సంస్థ

కె. నాగు గిరిజన సహకార మరియు ఆర్థిక అభివృద్ధి సంస్థ

ఎ. ప్రకాష్ రెడ్డి స్టేట్ ట్రేడింగ్ ప్రమోషన్ కార్పొరేషన్

జైపాల్ అత్యంత వెనుకబడిన తరగతుల అభివృద్ధి సంస్థ

ఎన్.గిరిధర్ రెడ్డి ఫిల్మ్ డెవలప్‌మెంట్ కంపెనీ

ఎం.ఎ. ఫహీమ్ తెలంగాణ ఫుడ్స్

మన్నె సతీష్ స్టేట్ టెక్నాలజీ సర్వీసెస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్

పి. అలేఖ్య సంగీత నాటక అకాడమీ

కె.నరేందర్ రెడ్డి శాతవాహన పట్టణాభివృద్ధి సంస్థ

వెంకట్రామ్ రెడ్డి కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ

# ఆదాయం పెంచుతాంపేదలకు పంచుతాం

–హైదరాబాద్‌బ్యూరో:

రాష్ట్రంలో ఆదాయం పెంచి, పేదలకు పంచడమే తమ ప్రభుత్వ విధానమని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. దానికోసం వ్యవస్థల్ని ప్రక్షాళన చేస్తూ, దుబారాను కట్టడి చేస్తున్నామనీ, అనవసర వ్యయాలు తగ్గిస్తే ఆదాయం పెరిగినట్టేనని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వంద రోజల పాలన పూర్తయిన సందర్భంగా తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే) ఆధ్వర్యంలో ఆదివారంనాడిక్కడి బషీర్‌బాగ్ దేశోద్ధారక భవన్‌లో 'మీట్ ది ప్రెస్' నిర్వహించారు. దీనిలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాల్గొని వందరోజల పాలన, ప్రభుత్వ ప్రాధాన్యతలు, భవిష్యత్ ప్రణాళికలు వివరించారు. విలేకరులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలు చెప్పారు. "దుబారా తగ్గిస్తే, సంపద సృష్టించినట్టే. ప్రాధాన్యతలు నిర్ణయించుకొని, దుర్వినియోగాన్ని నియంత్రిస్తున్నాం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య మ్యాచింగ్ గ్రాంట్‌లు ఉంటాయి. ఇది సాగునీటి ప్రాజెక్టులకూ వర్తిస్తుంది. 2015లో మోడీ సర్కారు జాతీయ ప్రాజెక్టుల విధానాన్నే రద్దు చేసింది. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎప్పుడు ఢిల్లీ వెళ్లినా జాతీయ ప్రాజెక్ట్ ఇవ్వాలని లెటర్ ఇచ్చి వచ్చేవారు. ఆ స్కీమే లేనప్పుడు లెటర్లు ఇచ్చి ఏం ప్రయోజనం. కేంద్రం పీఎమ్‌కేఎస్‌వై అనే కొత్త పథకం తెచ్చింది. దానిలో నిర్ణీత ఫార్మట్‌లో దరఖాస్తు చేసుకుంటే కేంద్రం నుంచి నిధులు వస్తాయి. 60 శాతం కేంద్ర నిధులు ఇస్తే, రాష్ట్రం 40 శాతం నిధుల్ని ఖర్చు చేస్తుంది. పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుకు ఆ ఫార్మట్‌లో దరఖాస్తు చేసుకోమని చెప్తే, కేసీఆర్ వినలేదు. కేంద్రమంత్రి షెకావత్ ఇదే విషయాన్ని మాకు చెప్పారు. వెంటనే ఫార్మట్ మార్చి మేం దరఖాస్తు చేసుకున్నాం. కేంద్ర పథకాలను వినియోగించుకోవడం రాష్ట్రాల హక్కు. దీనివల్ల ప్రాజెక్టుల కోసం కొత్తగా అప్పులు చేయాల్సిన అవసరం ఉండదు. అది సంపద సృష్టే. గత ప్రభుత్వానికి ఈ మాత్రం సోయి లేకుండా పోయింది. జీఎస్టీలో నచ్చినోళ్లకు వేలకోట్ల రూపాయలు వదిలేశారు. దీనిపై మా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తే మొదటి నెలలో రూ.289 కోట్ల అదనపు ఆదాయం వచ్చింది. రెండో నెలలో రూ.550 కోట్లు, ఈ నెల రూ.700 కోట్లకు ఆదాయం చేరుతున్నది. వచ్చే మూడు నెలల్లో ప్రభుత్వానికి ప్రతినెలా కనీసం రూ.వెయ్యి కోట్ల ఆదాయం దీనినుంచే వస్తుంది. ఎక్సైజ్ శాఖ టానిక్ అనే సంస్థపై దాడులు చేసి, లెక్కల్ని బయటకు తీస్తే ఒక్కనెలలోనే దాదాపు రూ.200 కోట్ల పన్ను ఎగవేత బయటపడింది. గత ప్రభుత్వం నచ్చితే నజరానా లేకుంటే జరిమానా అన్నట్టే వ్యవహరించింది. దోపిడీ దారులకు సహకరించింది. ప్రతినెలా రూ.వెయ్యి కోట్లు అదనంగా వస్తే ఆ సొమ్ము సంక్షేమ పథకాలకు అక్కరకు వస్తుంది" అని రేవంత్‌రెడ్డి వివరించారు. గృహజ్యోతి స్కీంపై 'నవతెలంగాణ' అడిగిన ప్రశ్నపై స్పందిస్తూ 'రేషన్‌కార్డులు ఉన్నవారందరికీ కరెంటు కనెక్షన్లు ఉండవు. కొందరు ఆరోగ్య శ్రీ కోసం, మరికొందరు బియ్యం కోసం రేషన్‌కార్డులు తీసుకున్నారు. గ్రామసభల్లో గృహజ్యోతి కోసం 62 లక్షల దరఖాస్తులు వచ్చాయి. డేటా ఎనాలిసిస్‌తో సరిపోల్చితే 42 లక్షల దరఖాస్తులు అర్హమైనవిగా తేలాయి. వారిలో 38 లక్షల మందికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. ఇది నిరంతర ప్రక్రియ. అర్హులందరికీ ఇస్తాం. అనర్హులకు ఒక్కరికీ ఇవ్వం" అని స్పష్టం చేశారు.

సామాజిక న్యాయం%ౌా

%"కాంగ్రెస్‌పార్టీ సామాజిక న్యాయానికి తొలి ప్రాధాన్యత ఇస్తుంది. సీఎంఓ నుంచి కిందిస్థాయి వరకు పగడ్బందీగా సామాజిక సమతుల్యత బాధ్యతను తీసుకుంటాం. ఉద్దేశ్యపూర్వకంగా విమర్శలు చేసేవారిపట్ల జాలి పడటం తప్ప, మనం ఏమీ చేయలేం" అంటూ ఇటీవలి నియామకాల వివరాలు వెల్లడించారు.

విచారణలు చేస్తున్నాం

"గత ప్రభుత్వ అవినీతి వందల కోట్లు కాదు. వేలకోట్లకు వెళ్లింది. దానిపై విచారణలకు ఆదేశించాం. ఎవర్నీ వదలం. రాజ్యాగబద్ధంగా క్రమపద్ధతిలోనే విచారణలు జరుగుతాయి. వ్యక్తిగత కక్షసాధింపు చర్యలు ఉండవు. పారదర్శక విచారణలు చేస్తాం. బాధ్యులను శిక్షిస్తాం" అని చెప్పారు.

ప్లాస్టిక్ పూలు ఉండవు

"బలగం సినిమాకు, పాటలకు ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేదు. సినిమా ద్వారా కొందరు వ్యాపారం చేసుకున్నారు" అని ముఖ్యమంత్రి ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. బతుకమ్మ అమ్మమ్మ, నాయనమ్మల కాలం నుంచి సంప్రదాయంగా నడుస్తుంది. గత ప్రభుత్వం మాదిరి ప్లాస్టిక్ పూలతో ఈసారి బతుకమ్మలు ఉండకపోవచ్చు. బంతిపూలు, ప్రకృతి సిద్ధంగానే వేడుకలు జరుగుతాయి. బతుకమ్మ, బోనాలు వంటి పండుగలు కాలంతో పాటే కొనసాగుతూ ఉంటాయి" అని చెప్పారు.

జీవోలు దాచం

"ప్రభుత్వ జీవోలు దాచాల్సిన అవసరం మాకు లేదు. దీనిపై ఇటీవలే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో మాట్లాడాను. పూర్తి పారదర్శకంగా వ్యవహరిస్తాం. అన్నీ ఆన్‌లైన్‌లో పెడతాం. త్వరలోనే సమాచార శాఖ కమిషనర్ల నియామకం చేపడతాం" అని అన్నారు.

సైకో ఫ్యాన్స్%ౌా

%"ఈ ఏడాది వర్షాలు సరిగా పడలేదు. కరువు పరిస్థితులు నెలకొన్నాయి. అవసరానికి మించి విద్యుత్ ఇస్తున్నా, కోతలు విధిస్తున్నారు. ఎక్కడ వీఐపీలు ఉంటే అక్కడ కరెంటు కోతలు పెడుతున్నారు. ఏంటని విచారణ చేస్తే, కొందరు పిచ్చోళ్లు గత వాసనలు పోగొట్టుకోలేక, ఈ ప్రభుత్వాన్ని బదనాం చేయాలని ప్రయత్నిస్తున్నారని తేలింది. దీనితో కరెంటు కట్‌చేస్తే ఉద్యోగాలు ఊడగొడతామని చెప్పాల్సి వచ్చింది. కొందరిపై చర్యలు తీసుకున్నాం. ఇప్పుడిప్పుడే వ్యవస్థ కొంత గాడిన పడుతుంది. సైకో ఫ్యాన్స్ కొందరు ఉన్నారు. ప్రభుత్వం మారేసరికి వాళు సహించలేకపోతున్నారు. గత ఏడాది ఇదే రోజు ఎంత కరెంటు ఇచ్చారు%ౌా%ఇప్పుడు ఎంత కరెంటు ఇస్తున్నారనే లెక్కలు తీసి మీడియాకు ఇస్తున్నాం. ప్రభుత్వానికి స్పష్టత ఉంది. వ్యవస్థల్లో కొన్ని గంజాయి మొక్కలు పాతుకొని ఉన్నాయి. వాటిని పీకే ప్రయత్నం చేస్తున్నాం" అని అన్నారు.

ఈఆర్సీ చైర్మెన్‌కు ఝలక్

'గృహజ్యోతి స్కీంకు తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలి(టీఎస్‌ఈఆర్సీ) అతి తెలివి ప్రదర్శిస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. ప్రభుత్వం మొదట డిస్కంలకు డబ్బు చెల్లించి, ఆ తర్వాత గృహలక్ష్మి అమలు చేసుకోవాలని ఆ ఉత్తర్వుల్లో పేర్కొంది.

ఆ సంస్థను నడిపే 'తన్నీరు'ను అడుతున్నా. ఇలాంటి ఆర్డర్ గత ప్రభుత్వంలో ఎందుకు ఇవ్వలేదు. రైతులకు ఉచిత కరెంటు ఇస్తామని ఆ ప్రభుత్వం దరఖాస్తు చేసుకున్నప్పుడు చైర్మెన్ ఏం చేస్తున్నారు. కొన్ని వ్యవస్థల్లో కొందరు పాతవాసనలతో కూర్చుని ఉన్నారు. వారు మమ్మల్ని ఏదో విధంగా ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారు. కానీ ఎక్కువ కాలం వారిని అక్కడ ఉండనివ్వం' అని తేల్చిచెప్పారు.

%"ధరణి నిర్వహణ గతంలో ప్రయివేటు సంస్థ చేతిలో ఉంటే, దాన్ని సీజీజీకి అప్పగించాం. ఈ పోర్టల్‌ను ఫోరెన్సిక్ ఆడిట్ చేయిస్తే తప్ప, మరిన్ని వివరాలు వెల్లడయ్యే పరిస్థితి లేదు. 2014 కు ముందు ఉన్న భూములు ఎవరి పేర్లపై ఉన్నాయి. తర్వాత పేర్లు ఎలా మారాయి. ప్రభుత్వ భూములు పెద్దల పేర్లపైకి ఎలా వచ్చాయనే విషయాలు తేలాలంటే ఫోరెన్సిక్ ఆడిట్ తప్పనిసరి. ఆ దిశగా చర్యలు తీసుకుంటున్నాం. తప్పులకు కారకులను గుర్తించి, కచ్చింతంగా చట్ట ప్రకారం శిక్షిస్తాం" అని చెప్పారు.

కుక్క కాటుకు%ౌా

%"ఈ వంద రోజులు మా దృష్టి పరిపాలనపైనే పెట్టాం. కానీ ప్రభుత్వాన్ని పడగొడతామని బీజేపీ, బీఆర్‌ఎస్ ప్రకటనలు చేస్తుంటే, దాన్ని తిప్పి కొట్టాల్సిన బాధ్యత మాపై ఉంది. ఈ వంద రోజుల్లో మేం ఎలాంటి ఫిరాయింపులు కానీ, ఇతర ప్రయత్నాలు ఏమీ చేయలేదు. కానీ కుక్క కాటుకు చెప్పుదెబ్బ అన్నట్టు%ౌా% కొట్టకుండా ఉండలేం. ఇప్పటి వరకు ముఖ్యమంత్రిగా పనిచేశా. ఎన్నికల నగారా మోగింది కాబట్టి ఇకనుంచి పార్టీ అధ్యక్షుడిగా నా రాజకీయం చూపిస్తా. దానిలో భాగంగానే ఈరోజే ఒక గేటు ఓపెన్ చేసి, చేరికల్ని ఆహ్వానించాం" అని అన్నారు.

ఉద్యోగాలు%ౌా

%"ఉద్యోగ నోటిఫికేషన్లు ఇచ్చే బోర్డులన్నీ స్వతంత్ర సంస్థలు అనీ, పరీక్షలు, లీకేజీలు, ప్రశ్నాపత్రాల అమ్మకాలతో తమకేం సంబంధం లేదని 'బావాబామ్మర్దులు చెప్పారు. అదే ఉద్యోగాలను అవే బోర్డులు ఇస్తే మేమే ఇచ్చాం అని ఎలా క్లెయిమ్ చేసుకుంటారు? మంచి మీదైతే, చెడూకూ మీరే బాధ్యత వహించాలి కదా? మూడు నెలల్లో మేం 30వేల ఉద్యోగాలు ఇచ్చాం. బోర్డుల్లో పెట్టిన చిక్కుముడులు అన్నీ ఒక్కొక్కటిగా విప్పుతూ, పూర్తి ప్రక్షాళన చేపట్టాం" అని తెలిపారు.

విచారణ చేసుకోండి

"ఫోన్‌ట్యాపింగ్‌పై ఈటల రాజేందర్‌కు చెందిన పార్టీనే కేంద్రంలో ఉంది. విచారణకు ఆదేశించమని చెప్పండి. ఎదుర్కొవడానికి సిద్ధంగా ఉన్నాం. గత ప్రభుత్వంలో ఫోన్ ట్యాపింగ్‌లు చేసినవాళ్లు ఇప్పుడు ఎక్కడ ఉన్నారో అందరూ చూస్తూనే ఉన్నారు. చిల్లర మల్లర ఆరోపణల ద్వారా ఈటల ఎలాంటి ప్రయోజనం పొందరు. నిన్న వాళ్ల దగ్గరి మిత్రుడి దగ్గర రూ.7 కోట్లు పట్టుబడ్డాయి. బహుశా ఫోన్ ట్యాపింగ్ వల్ల సమాచారం తెలిసిందని ఆయన అనుకుంటున్నారేమో%ౌా%అలాంటిదేం లేదు. అక్కడ ఉన్నవారే సమాచారం ఇచ్చారు. డబ్బులు దొరికాయి" అని విలేకరులు అడిగిన ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

**ఆందోళన వద్దు**

రైతు భరోసాపై ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ఇప్పటి వరకు 5 ఎకరాలు ఉన్న 68 లక్షల మందికి ఖాతాల్లో డబ్బులు పడ్డాయి. ప్రభుత్వం ఇచ్చే ఏ సంక్షేమ కార్యక్రమం కావాలన్నా దరఖాస్తు చేసుకోవాలి. దాన్ని పరిశీలిస్తాం. అనర్హులకు ఇవ్వం. 30 ఏండ్ల క్రితం ఏర్పడిన కాలనీలకూ లక్షల రూపాయలు రైతుబంధు కింద వస్తున్నాయి. నిజమైన లబ్ధిదారులకే అమలు చేస్తాం" అని స్పష్టత ఇచ్చారు.

వెల్ఫేర్ బోర్డ్%"విదేశాల్లో ఉన్నవారికోసం వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని మంత్రివర్గ సమావేశాల్లో నిర్ణయం తీసుకున్నాం. విధివిధానాలకు ఆదేశించాం. ఎలక్షన్ కోడ్ ముగిశాక దీనికి శాశ్వత పరిష్కారం కల్పిస్తాం. విదేశీ దళారుల వ్యవస్థ లేకుండా చేయాలని ఆలోచిస్తున్నాం. ప్రభుత్వమే వివిధ దేశాలతో సంప్రదించి, అక్కడి ఉద్యోగాల వివరాలు తెప్పించి, ఇక్కడి నుంచి వెళ్లాలనుకునే వారి వివరాలు నమోదు చేయించి, శిక్షణ ఇప్పించే శాశ్వత వ్యవస్థను ఏర్పాటు చేస్తాం. త్వరలో మంచి పాలసీతో ముందుకొస్తాం. ఏజెంట్లు కూడా ప్రభుత్వం వద్దే రిజిస్టర్ చేసుకోవాలి. దీనివల్ల ప్రభుత్వ పర్యవేక్షణ ఉంటుంది. ప్రజలు మోసగాళ్ల బారిన పడకుండా ఉంటారు" అని వివరణ ఇచ్చారు.

రియల్ స్తబ్దత తాత్కాలికం

"రియల్ ఎస్టేట్‌రంగంలో నగదు బదిలీ ఎక్కువ ఉంటుంది. ఈ స్తబ్దత ఎన్నికల సమయంలో సహజం. పార్లమెంటు ఎన్నికల తర్వాత రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగం మరింత పుంజుకుంటుంది. ఆ రంగానికి సంబంధించి కూడా ఓ పాలసీ తీసుకొస్తాం" అని చెప్పారు.

కేసీఆర్ నిజాంకు నకలు

"గత బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో నిజాం తరహాలో రాచరికాన్ని తీసుకురావాలని అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ చూశారు. తమ వారసులే అధికారంలో ఉండాలని నిజాం నవాబు ఎలాగైతో కోరుకున్నారో%ౌా% కేసీఆర్ కూడా అలాగే చేయాలని భావించారు" అని విమర్శించారు.

ఆర్‌ఎస్ మంచి మిత్రుడు

"ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ నాకు మంచి మిత్రుడు. ఆయనకు బలహీనవర్గాల పట్ల నిబద్ధత ఉంది. టీఎస్‌పీఎస్సీ చైర్మెన్‌గా ఉండాలని మొదట ఆయన్నే కోరాను. తిరస్కరించారు. ఇతర సామాజిక బాధ్యతలు ఉన్నాయని చెప్పారు. కానీ రామాయణంలో వాలి మాదిరి కేసీఆర్ కూడా ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్‌లోని సగం బలాన్ని గుంజుకుంటారు. ఆయన బీఆర్‌ఎస్‌లో చేరితే దానిపై నేనేం కామెంట్ చేయను. ఆయనపై అప్పట్లో ఎంత గౌరవం ఉందో%ౌా%ఇప్పుడూ అంతే గౌరవం ఉంది" అని అన్నారు.

కార్యక్రమానికి మీడియా అకాడమీ చైర్మెన్ శ్రీనివాసరెడ్డి అధ్యక్షత వహించారు. మంత్రి జూపల్లి కృష్ణారావు, టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి విరాహత్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సీఎం కేసీఆర్‌తో భేటీ

హైదరాబాద్‌బ్యూరో

బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆ పార్టీకి రాజీనామా చేశారు. ఈ విషయాన్ని ఆయన ఎక్స్ (ట్విటర్) వేదికగా వెల్లడించారు. కొత్త మార్గంలో ప్రయాణించాల్సిన సమయం వచ్చిందనీ, అందుకు పార్టీని వీడటం తప్ప మరో అవకాశం లేకుండాపోయిందని 'ఎక్స్'లో పేర్కొన్నారు. ఈ పోస్ట్ పెట్టిన కొద్దిసేపటికే ఆయన బీఆర్‌ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కే చంద్రశేఖరరావును ఆయన నివాసానికి వెళ్లి కలిశారు. తన రాజకీయ భవిష్యత్ గురించి చర్చించారు. లోక్‌సభ ఎన్నికల పొత్తులో భాగంగా నాగర్‌కర్నూల్, హైదరాబాద్ లోక్‌సభ స్థానాలను బీఎస్పీకి కేటాయిస్తున్నట్టు శుక్రవారం బీఆర్‌ఎస్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఆ వెంటనే శనివారానికి బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్ ఆపార్టీకి రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించి, మాజీ సీఎం కేసీఆర్‌తో భేటీ కావడం చర్చనీయాంశమైంది. "బీఆర్‌ఎస్–బీఎస్పీ పొత్తు ఒప్పందంలో భాగంగా ఎన్ని ఒడుదొడుకులు వచ్చినా ముందుకు సాగాల్సిందే. ఇదే నేను నమ్మిన నిజమైన ధర్మం. మా పొత్తు గురించి వార్త బయటకు వచ్చిన వెంటనే బీజేపీ దాన్ని భగం చేయాలని కవిత అరెస్టుతో సహా విశ్వప్రయత్నాలు చేస్తున్నది. ఈ కుట్రలకు భయపడి నేను నమ్ముకున్న విలువలను వదిలేయలేను. నా ప్రస్థానాన్ని ఆపలేను. చివరి వరకు బహుజన వాదాన్ని నా గుండెల్లో పదిలంగా దాచుకుంటా" అంటూ 'ఎక్స్'లో రాసుకొ చ్చారు. తెలంగాణలో భవిష్యత్ కార్యాచరణపై నిర్ణయం తీసుకోవాల్సిన బాధ్యత ఇక బీఎస్పీదే అని అయన అన్నారు. అయితే నాగర్‌కర్నూల్ లోక్‌సభ స్థానం నుంచి ప్రవీణ్‌కుమార్‌ను బీఆర్‌ఎస్ అభ్యర్థిగానే బరిలోకి దింపాలని మాజీ సీఎం కేసీఆర్ భావిస్తున్నట్టు సమాచారం.

# బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా "ముడుసు నరసింహ"

**-వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ నిర్ణయానికి అనుగుణంగా**

**-బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన**

**-14వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ముడుసు నరసింహ**

**వరంగల్, మార్చి 17 (ప్రజా గొంతుక):**

బిఆర్ఎస్ పార్టీ 14వ డివిజన్ అధ్యక్షుడు ముడుసు నరసింహ తన పదవికి, పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. తెలంగాణ ఉద్యమ కాలం నుండి నేటి వరకు బిఆర్ఎస్ లో తనతో కలిసి పనిచేసిన తనకు సహకరించిన పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు తెలియజేశారు. మారుతున్న రాజకీయ పరిస్థితులకు అనుగుణంగా వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా ఆయనతో కలిసి నడవాలని నిర్ణయించుకున్నట్లు ఆయన తెలిపారు. వర్ధన్నపేట ఎమ్మెల్యేగా గత రెండు పర్యాయాలు పనిచేసిన ఆరూరి రమేష్ మన 14వ డివిజన్ అభివృద్ధికి చేసిన కృషిని దృష్టిలో ఉంచుకొని డివిజన్ ప్రజలంతా ఆరూరి రమేష్ కు అండగా ఉంటారని ఆశిస్తున్నాను. బిఆర్ఎస్ పార్టీలో ఇన్నాళ్లు తనకు అవకాశం కల్పించిన పార్టీ అధినేత కెసిఆర్, కేటీఆర్, హరీష్ రావులకు నరసింహ కృతజ్ఞతలు తెలియజేశారు.



# నరేంద్ర మోడీ ఎస్సీ వర్గీకరణ కు చూపుతున్న దార్శనికతకు ఆకర్షితుడై "బిజెపి తీర్థం పుచ్చుకున్న మాజీ ఎమ్మెల్యే"



**-కేంద్ర మంత్రి, భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు జి కిషన్ రెడ్డి సమక్షంలో బిజెపిలో చేరిన**

**-వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఆరూరి రమేష్**

**వరంగల్, మార్చి 17 (ప్రజా గొంతుక):**

దేశ రక్షణ విషయంలో అలాగే మాదిగ రిజర్వేషన్ల వర్గీకరణ విషయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చూపుతున్న దార్శనికతకు ఆకర్షితులై ఆదివారం తెలంగాణ ఉద్యమకారుడు వర్ధన్నపేట మాజీ శాసనసభ్యుడు బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఆరూరి రమేష్ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయం హైదరాబాదులో బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కేంద్ర మంత్రివర్యులు భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి సమక్షంలో కండువా కప్పుకొని బిజెపిలో చేరడం జరిగింది. అనంతరం ఆరూరి రమేష్ ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ ఈ కార్యక్రమంలో తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇల్లు ఖాళీ సర్వసం కోల్పోయిన కుటుంబానికి అండ

**ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి:**

వరంగల్ జిల్లా నెక్కొండ మండలం చేన్నరావుపేట

మండలానికి చెందిన ,బాబు నగర్ గ్రామపంచాయతీలో పనిచేస్తున్న , డప్పు హనుమంతు, ఇటీవల ప్రమాదవశాత్తు పూరి ఇల్లు కాలిపోగా అట్టి విషయాన్ని వార్త పత్రిక లో చూసి నేడు సూరుపల్లి గ్రామానికి చెందిన , దాత పల్లెపోతుల లక్ష్మీ నరసయ్య , బాధిత కుటుంబానికి తన వంతు సహాయంగా వంటా గిన్నెలు బట్టలు దుప్పట్లు అందజేశారు సూరుపల్లి గ్రామానికి చెందిన శివాలయం నిర్మాణ కమిటీ అధ్యక్షులు సింగారపు భాస్కర్ మాట్లాడుతూ చుట్టుపక్కల గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు పుస్తకాలు పెన్నులు పంపిణీ చేసే వారని ,చలికాలంలో వృద్ధులకు దుప్పట్లు బియ్యము పంపిణీ చేసి గొప్ప మనసు చాటుకున్న పల్లె పోతుల లక్ష్మీ నరసయ్య గొప్ప వ్యక్తిని తెలిపారు, అనంతరం బాధిత కుటుంబ సభ్యులు , పల్లె పోతుల లక్ష్మీనరసయ్య కు ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో సూరుపల్లి శివాలయ నిర్మాణ కమిటీ గౌరవ అధ్యక్షులు సింగారపు భాస్కర్ ,బాబునగర్ సర్పంచ్ మేఘ్య నాయక్, పాల్గొన్నారు.



# భగత్ సింగ్ వర్ధంతిని రాష్ట్రవ్యాప్తంగా జరపాలి. ముసలి సతీష్




**ప్రజా గొంతుక న్యూస్/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ప్రతినిధి**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం బ్రిటిష్ వలస పాలకుల

వెన్నులో వణుకుపుట్టించే వీర కిషోరం భగత్ సింగ్ అని పేర్కొన్నారు. నాడు భగత్ సింగ్ లాంటి సమరయోధులు పోరాటంతో వలస పాలకులను దేశం నుంచి తరిమితే నేడు స్వదేశీపాలకులు సామ్రాజ్యదేశాలతో ములాఖాత్ అయ్యి ప్రజలను వంచిస్తున్నారని పేర్కొన్నారు.

కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రజలను మతం,కులం పేరుతో విభజన,విద్వేష రాజకీయాలతో పబ్బం గడుపుతున్నారని అన్నారు. ఆకలి సూచీలో దేశం దిగజారిపోతుంటే అంబానీ,ఆదాని ఆస్తులు పెరుగుతున్నాయని వివరించారు. ఆకలి ఉన్నంత వరకు మరణాన్ని ప్రేమిస్తాం మేము మరణించి ఎర్ర పూల వనంలో పూలైపూస్తాం ఉరికంబాన్ని ఎగతాళి చేస్తాం నిప్పు రవ్వల మీద నిదురిస్తాం తిరుగుబాటు, పోరాటం అనివార్యమని దోపిడీ పాలకుల పతనం తథ్యమని తెలిపారు. నేడు ఫాసిస్ట్ విషగాలుల్లో భగత్ సింగ్ ను స్మరించడం అంటే మోడీ పాలనకు వ్యతిరేకంగా ఉద్యమించడమని అన్నారు.మార్చి 23న భగత్ సింగ్ వర్ధంతిని విజయవంతం చేయాలని విద్యార్థులకు యువకులకు నిరుద్యోగులకు ఆయన పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో రవి రాజు రాంబాబు ,రమేష్ వంశీ చంటి చందు ఆజాం రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# కారు దిగి కాంగ్రెస్ లోకి కర్ర కుమార్ "సీనియర్ నాయకుడు"

**-దేవాదాయ శాఖ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ 42వ డివిజన్ అధ్యక్షుడు కర్ర కుమార్ తో పాటు 13 మంది బిఆర్ఎస్ అధ్యక్షులు కాంగ్రెస్ లో చేరిక**

**వరంగల్, మార్చి 17 (ప్రజా గొంతుక):**

గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ 42వ డివిజన్ రంగశాయిపేట కు చెందిన బిఆర్ఎస్ పార్టీ 42వ డివిజన్ అధ్యక్షుడు కర్ర కుమార్ దేవాదాయశాఖ, అటవీ శాఖ మాత్యులు కొండా సురేఖ మురళీధర్ రావు సమక్షంలో మరియు గోపాల నవీన్ రాజ్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని గాంధీభవన్ లో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీ లోకి ఆహ్వానించారు. తనతో పాటు వరంగల్ తూర్పు నియోజకవర్గం నుండి 13 మంది బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు మరియు ముఖ్య నాయకులు కండువా కప్పుకోవడం జరిగింది. అనంతరం మంత్రి కొండా సురేఖ కు పుష్పగుచ్ఛం అందజేసి శాలువా తో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పసునూరి దయాకర్, పిఎసిఎస్ చైర్మన్ కేడల జనార్ధన్, మాజీ కార్పొరేటర్ కేడల పద్మ, పోశాల పద్మ స్వామి గౌడ్, పల్లకొండ ప్రభాకర్, బాల్నే సురేష్, బత్తిని యుగేందర్, బిళ్ళ పవన్, తోట హరీష్ , రాజన్ బాబు, బోరిగం. నర్సింగం, పొడల సతీష్, సోలా రాజు, ఉమేందర్, ప్రతాప్, బొల్లు సతీష్ , యాకుబ్ తదితరులు పాల్గొన్నారు.



# నిరుపేద కుటుంబానికి ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ

**ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి:**

వరంగల్ జిల్లా నెక్కొండ మండలం వెంకటాపురం, గ్రామానికి చెందిన , పిట్టల రచన, ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ముదిరాజ్ ఎంప్లాయిస్ ప్రొఫెషనల్ అసోసియేషన్ ఎం ఈ పీ ఏ , మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ ,ఆదేశాల మేరకు మహబూబాద్ జిల్లా, ప్రధాన కార్యదర్శి దుండి అశోక్ ముదిరాజ్ , నిరుపేద కుటుంబానికి అండగా నిలవాలని కోరగా రాష్ట్ర కార్యదర్శి దండు చిరంజీవి ముదిరాజ్, 5%ా% కేజీలు బియ్యం కేసముద్రం మండల మెపా అధ్యక్షులు నారాబోయిన రమేష్ ముదిరాజ్, 50కేజీల బియ్యం ఒక క్వింట బియ్యం , పిట్టల రచన కుటుంబ సభ్యులకు అందజేశారు అనంతరం కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ఆ భగవంతుడు చేకూర్చాలని కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి అండగా ఉంటామని తెలిపారు సహాయం చేసిన ముదిరాజ్ ఎంప్లాయిస్ యూనియన్ వారికి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మెపా మహబూబాబాద్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి దుండి అశోక్, రాష్ట్ర కార్యదర్శి దండు చిరంజీవి,జిల్లా నాయకులు మహేష్,శ్రీనాథ్, మండల నాయకులు చిట్టెబోయిన మధు, కొండయ్య, కొండా శ్రీను, మహేష్,మేపా సభ్యులు తదితరులు



# కుత్బుల్లాపూర్ బిఆర్ఎస్ పార్టీకి భారీ షాక్



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలని చూసి మరియు కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలకి ఆకర్షితులై బాచుపల్లి కార్పొరేటర్ కొలన్ వీరేందర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కొలన్ కృష్ణ రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ సుధీర్ రెడ్డి, కొలన్ బాల్ రెడ్డి, ఎన్ ఎం సి 18వ డివిజన్ బి ఆర్ ఎస్ ప్రెసిడెంట్ రాజేందర్, ధనరాజ్, వెంకటరెడ్డి , జిత్తు, సందీప్, ఫిరోజ్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అద్వర్యంలో,నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి అధ్యక్షతన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, కోఆపరేషన్ మరియు హ్యాండ్లూమ్స్ %ఽ% టెక్స్టైల్స్ శాఖ మంత్రివర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వర రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కొలన్ హన్మంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయిన వారికి కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ తరుపున శుభాకాంక్షలు తెలియజేసారు. కొలన్ హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ మే 13న జరగబోయే పార్లమెంటరీ ఎలక్షన్స్ లో మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థిని అత్యధిక మెజారితో గెలిపించే దిశలో ప్రతి ఒక్కరు తమ సాయశక్తులతో పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, మైనారిటీ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీలో చేరిన టీబిజికేస్ నాయకులు 30 మంది యువకులు

**కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన బిజెపి జిల్లా అధ్యక్షులు రఘునాథ్**

**ప్రజా గొంతుక న్యూస్**



.మంచిర్యాల పట్టణంలో ఆదివారం బీజేపీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి సమక్షంలో శ్రీరాంపూర్ మరియు క్యాతన్ పల్లి మున్సిపాలిటీ నుండి టీబిజికేస్ నాయకులు చాట్ల అశోక్ (టీ బీ జి కే ఎస్ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కట్ట ఈశ్వర్ చారి టిఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి. జీడి ప్రభాకర్, కుమార స్వామి పలువురు యువకులు బీజేపీ మందమరి మండల్ రూరల్ లోని పులిమడుగు గ్రామపంచాయతీకి సంబంధించిన యువకులు 30 మంది .రాజేష్. శ్రీనివాస్. రాజ్ కుమార్. రాకేష్. రాజేష్ నాయక్. మహేష్. కిషోర్. పైడి మల్ల ప్రశాంత్. తదితరులు జిల్లా అధ్యక్షులు రఘునాథ్ కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించినారుఈ కార్యక్రమంలో చెన్నూర్ అసెంబ్లీ కన్వీనర్ అక్కల రమేష్, రామకృష్ణాపూర్ పట్టణ అధ్యక్షులు వేములఅశోక్ మందమర్రి రూరల్ అధ్యక్షులు సుంకరి రాజేందర్, వైద్య శ్రీనివాస్ . ఠాకూర్ ధన్సింగ్, బంగారు వేణుగోపాల్, కళ్యాణపు రమేష్. మాసు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ లో చేరికలు




**ప్రజాగొంతుక న్యూస్ రాయికల్**

రాయికల్ మండలం

వద్దెలింగపూర్ గ్రామానికి చెందిన గ్రామీణ వైద్యుడు ఈదుల లక్ష్మణ్ కుమార్ గత అనేక సంవత్సరాల నుండి తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీలో ఉన్నారు గతంలో తెరాస మండల మండల ప్రధాన కార్యదర్శి గా కూడ వీధుల నిర్వహించారు

పార్టీలో అనుకున్నంత ప్రాధాన్యత దక్కకపోవడంతో

నూతనంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం పాలన తీరు నచ్చి

ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు

కాంగ్రెస్ పార్టీ యొక్క ప్రజలను ఆదుకుంటున్న తీరు సంక్షేమ పథకాలు ప్రత్యేక కార్పొరేషన్లు ఏర్పాటు కాంగ్రెస్ పార్టీతోనే రానున్న తెలంగాణ భవిష్యత్తు అద్భుతంగా ఉంటుందని పేదలకు న్యాయం జరుగుతుంది అని ఆయన తెలిపారు

# ఎమ్మెల్యే కు కృతజ్ఞత తెలిపిన మండల ఆర్యవైశ్య సంఘ నాయకులు

ప్రజా గొంతుక న్యూస్/ఏలిగేడు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆర్యవైశ్య చిరకాల కోరిక ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు దానికి సహకరించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు కు ఆదివారం రోజున ఏలిగేడు మండల ఆర్యవైశ్య సంఘం నాయకులు ,సభ్యులు కృతజ్ఞత తెలిపి, సన్మానించారు. ఈ సందర్భంగా కార్పొరేషన్ ఏర్పాటు చేయడం హర్షనీయమని సంఘ నాయకులు అన్నారు. అనంతరం కార్పొరేషన్ చైర్మన్ గా కాల్వ సుజాత నియమించడం పట్ల ఏలిగేడు కేంద్రంలో స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎలిగేడు మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి ఎల్లంకి రాజేశం, తాటిపల్లి సతీష్ బాబు, ఉమ్మడి జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు మాదూరి మల్లేశం, మల్యాల రమణయ్య,తాటిపల్లి రమేష్ బాబు, పాత మారుతి, కేశెట్టి విద్యాసాగర్, మండల కోశాధికారి కేశెట్టి నాగభూషణం ,మండల నాయకులు కేశెట్టి లక్ష్మణ్ కుమార్, లింగమూర్తి, రవికుమార్. మల్యాల. వేణుగోపాల్ ,గంప రాజశేఖర్, భాస్కర్, పాత తిరుపతయ్య, శ్రీనివాసు, జనార్ధన్, యువజన సంఘం నాయకులు మాదూరి పృథ్వి ,కేశెట్టి విక్రమ్, మణికంఠ, ఎలుగూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# తెట్టెకుంట గ్రామంలో అంత్యక్రియల కార్యక్రమంలో అన్నదానం చేసిన బుసిరెడ్డి ఫౌండేషన్

ప్రజా గొంతుక ప్రతినిధి నక్కల లింగారెడ్డి

వైష్ణవి కన్స్ట్రక్షన్స్ అధినేత మరియు బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి నేనున్నానంటూ భరోసానిస్తూ మనోధైర్యం చెప్పి అండగా వుంటా అన్ని విధాలా ఆదుకుంటా అని అంత్యక్రియలు అనంతరం భోజనాలు పంపిస్తున్న బుసిరెడ్డి పాండురంగారెడ్డి నల్గొండ జిల్లా,నాగార్జునసాగర్ నియోజకవర్గం, తిరుమలగిరి సాగర్ మండలం,తెట్టెకుంట గ్రామ వాస్తవ్యులు అయినటువంటి మొకరాల రాములమ్మ వయస్సు 55సంవత్సరాలు స్వర్గస్తులు అయ్యినారని మాకు తెలియజేయగానే ఆ కుటుంబానికి బుసిరెడ్డి ఫౌండేషన్ అండగా ఉండి అంత్యక్రియల అనంతరం భోజనాలు పంపించడం జరిగింది.ఆర్థికంగా ఇబ్బందివున్న నిరుపేద కుటుంబాలకి మన బుసిరెడ్డి ఫౌండేషన్ ఎల్లపుడు అన్నదానం చేయడానికి సిద్ధంగా ఉంటుందని బుసిరెడ్డి పాండురంగారెడ్డి పిలుపునిచ్చారు.సహాయం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 9581742356 కు సంప్రదించవలసినదిగా కోరడమైనది.బుసిరెడ్డి పాండురంగారెడ్డి మాట్లాడుతూ అన్నదానం కోటిగోవుల దాన ఫలితంతో సమానమైనది దానాలన్నింటిలో కెల్లా అన్నదానం మిన్న మనిషిని పూర్తిగా సంతృప్తి పరచేది ఒక్క అన్నదానం మాత్రమే.భగవంతుడు ఇచ్చిన సంపదలో మనిషి బ్రతికివున్నన్ని రోజులు అహంబ్రహ్మాస్మి భావనతో నాలో దైవత్వాన్ని అలవరుచుకొని దానధర్మాలు చేస్తున్నాను అని బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి అన్నారు.నలుగురిని ఆదరిద్దాం అనే సదుద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



# డయాగ్నోస్టిక్ క్లినిక్ ల్యాబోరటరీ సెంటర్





ప్రజా గొంతుక న్యూస్/సుల్తానాబాద్

సుల్తానాబాద్ పట్టణ కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన క్రిష్ణ డయాగ్నోస్టిక్ క్లినిక్ ల్యాబోరటరీ సెంటర్ ను ప్రారంభించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు , సుల్తానాబాద్ మాజీ సర్పంచ్ అంతటి అన్నయ్య గౌడ్ .

ఈ కార్యక్రమంలో మినుపాల ప్రకాష్ రావు, సాయిరి మహేందర్,చిగురు శ్రీనివాస్, రవి,రాజమల్లు,చిలుక సతీష్ మరియు కౌన్సిలర్స్, తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మనాలి ఠాకూర్



ప్రజా గొంతుక/గోదావరిఖని ప్రతినిధి :

పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం సోమనపల్లి గ్రామంలో మెడివిల్లి దేవమ్మ - క్రీస్తు శేషులు మల్లేష్ కూతురు వివాహానికి రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి ఠాకూర్ హాజరై నూతన వధూవలని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపినారు.ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు గుంట హనుమంతు,కోఆర్డినేటర్ గాదె సుధాకర్ పటేల్, అధికార ప్రతినిధి మద్ది తిరుపతి గౌడ్,కత్తెరమళ్ళ తిరుపతి ఆర్ఎంపీ డాక్టర్, యూత్ ఓల్లెపు సాయి, పోచంపల్లి భూమయ్య, మిడివెల్లి కమలాకర్,మంద్రి రాజ్ కుమార్,తదితరులు ఉన్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్

ప్రజా గొంతుక న్యూస్/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ప్రతినిధి:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పదవ తరగతి విద్యార్థులు మీకు అభినందనలు అంటూ జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. సోమవారం 10 వ తరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థినీ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలుపారు. సంవత్సర కాలం పాటు ఎంతో కృషి, పట్టుదలతో 10 తరగతి పరీక్షలకు సన్నద్ధమయ్యారని, విద్యార్థి దశకు ఎంతో కీలకమైనటువంటి పరీక్షకు హాజరవుతున్న విద్యార్థులకు హృదయపూర్వక శుభాకాంక్షలు అని ఆశీర్వదించారు. ఎలాంటి వత్తిడి, ఆందోళనకు గురి కాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని ఆమె సూచించారు.పరీక్ష రాసేనందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామని తెలిపారు.పరీక్ష కేంద్రాలకు సకాలంలో చేరుకోవడానికి అదనపు బస్సులు ఏర్పాటు చేశామన్నారు. పరీక్ష కేంద్రాల్లోకి సెల్ ఫోన్లు వంటి ఎలక్ట్రానిక్ వస్తువులు, విద్యార్థులతో పాటు పర్యవేక్షణ అధికారులకు కూడా అనుమతి లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. పరీక్ష కేంద్రాల పరిసరాల్లో ప్రశాంత వాతావరణం ఉండేవిధంగా 144 సెక్షన్ అమలులో ఉంటుందని పేర్కొన్నారు. అత్యవసర వైద్య కేంద్రాలు,సురక్షిత మంచినీరు, నిరంతర విద్యుత్ సరఫరా తదితర అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశామని, మీరందరూ ఎలాంటి అక్రమాలకు,మాల్ ప్రాక్టీస్ కు పాల్పడకుండా నిశ్చింతగా పరీక్షలు రాసి మంచి గ్రేడింగ్ తో ఉత్తీర్ణత సాధించి మన జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా ఆకాంక్షించారు.



# ఆదివాసుల కడుపు నింపుతున్న లయన్ నీలి ప్రకాష్





ప్రజా గొంతుక న్యూస్/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ప్రతినిధి

మీకోసం మేమున్నాం టీంనిర్వహిస్తున్న వారాంతపు ప్రతీ ఆదివారం అన్నదానం 122 వ వారం కార్యక్రమంలో భాగంగా.కీర్తిశేషులు మలిపెద్ది నవీన్ జ్ఞాపకార్థం వారి తల్లిదండ్రులు ౹౹శ్రీమతి%ఢ%శ్రీ మలిపెద్ది రాంబాబు పద్మ మరియు కుటుంబ సభ్యులు పంపిన వితరణతో చర్ల గాంధీబొమ్మ సెంటర్ వద్ద సుమారు 300 మందికి ఉచిత భోజనాలు పెట్టడం జరిగింది... ఈ సందర్భంగా చైర్మన్ లయన్ నీలి ప్రకాష్ మాట్లాడుతూ.. పేద ప్రజల సంక్షేమం కోసం మీకోసం మేమున్నాం టీం నిర్వహిస్తున్న ఈ వారాంతపు అన్నదానంకు ప్రతీ ఒక్కరూ తమ బాధ్యతగా ముందుకొచ్చి సహకరించాలని కోరారు. అలాగే దాతలు మలిపెద్ది రాంబాబు - పద్మలు తమ కుమారుడు నవీన్ జ్ఞాపకార్థం ఓ పదిమందికి దుస్తులు కూడా పంపిణీ చేసి. తమ పెద్ద మనస్సును చాటుకున్నారు.

# కాంగ్రెస్ పార్టీ జనగామ మండల ఉపాధ్యక్షుడు గా సంకటి యాదగిరి





- జనగామ మండల ఇ.సి మెంబర్ గా అంబాల సంపత్ గౌడ్

ప్రజా గొంతుక న్యూస్/జనగామ రూరల్:

మండలంలో లోని పెంబర్తి గ్రామానికి చెందిన సంకటి యాదగిరి కాంగ్రెస్ పార్టీ జనగామ మండల ఉపాధ్యక్షులుగా ఎన్నికయ్యారు.అలాగే కాంగ్రెస్ పార్టీ జనగామ మండల ఇ.సి మెంబర్ గా అంబాల సంపత్ గౌడ్ ఎన్నికయ్యారు.వారికి గ్రామస్తులు పలువురు అభినందనలు తెలియజేస్తు,రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు అందుకోవాలని కాంక్షించారు.రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తామని, కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల హామీలతో పాటు అనేక సంక్షేమ పథకాలను గడప గడపకు అందేలా కృషి చేస్తామని వారు తెలిపారు.

## 18న ఆరుద్రోత్సవం ఉండదు

ప్రజా గొంతుక గద్వాల టౌన్.............

జోగులాంబ గద్వాల జిల్లాలోని అలంపురం శ్రీ బాల బ్రహ్మేశ్వర స్వామి వారి ఆలయంలో ఈనెల 18వ తేదీ సోమ వారము నాడు నిర్వహించ వలసిన ఆరుద్రోత్సవాన్ని రద్దు చేయడమైనదని ఆలయ కార్య నిర్వహణ అధికారి ఆర్. పురేందర్ కుమార్ తెలిపారు. ఆలయంలో పురాతత్వ శాఖ వారిచే జరుగుతున్న మరమ్మత్తు పనుల కారణంగా ఈనెల ఆరుద్రోత్సవం కు ఆటంకం ఏర్పడుతుంది .ఏప్రిల్ నెలలో లో మళ్లీ యధాతథంగా ఆరుద్ర నక్షత్రం రోజు ఆరుద్రోత్సవం ఉంటుందని ఆయన తెలియజేశారు. కావున భక్తులు గమనించి సహకరించగలరు అని ఆయన కోరారు.



# రేణుకా ఎల్లమ్మ దేవాలయం నూతన కమిటీ ఎన్నిక



చౌటుప్పల్ మండలం డి నాగవరం గ్రామంలో శుక్రవారం రోజున రేణుకా ఎల్లమ్మ దేవాలయ నూతన కమిటీనీ ఎన్నుకోవడం జరిగింది.నూతన అధ్యక్షులు పెద్ద బొమ్మ కిష్టయ్య,గౌరవ అధ్యక్షులు బొమ్మ మైసయ్య,గౌరవ సలహాదారులు ఏచూరి నర్సింహా,ఉపాధ్యక్షులు కుంటి యాదయ్య,కార్యదర్శి బొమ్మ బిక్షపతి,ప్రచార కార్యదర్శి ఊదరి రమేశ్,బొమ్మ మల్లేశ్,సాంస్కృతిక కార్యదర్శిగా చీమకండ్ల శ్రీనివాస్,కుంటి గణేష్,సభ్యులు. బొమ్మ యాదయ్య,బొమ్మ నర్సింహా,బొమ్మసాలయ్య, బొమ్మ మురళి,వడ్డేపల్లి పరమేష్, చీమకండ్ల లింగస్వామి,ముదుగుల నరసింహా,చీమర్ల రాములు,తదితరులను ఎన్నుకోవడం జరిగింది.అదేవిధంగా ఎల్లమ్మ తల్లి పండుగ గురుంచి కూడా కుల పెద్దలు మరియు చిన్నలు సమక్షంలో పండుగ గురుంచి మాట్లాడుకోవడం జరిగినది ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ వారు,కుల పెద్దలు చిన్నలు ప్రతి ఒక్కరు పాల్గొనీ చర్చించినారు.

# అనారోగ్యంతో శ్రీశైలం మృతి



మానవత్వం చాటుకుని కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన పూర్వ విద్యార్థులు

**ప్రజా గొంతుక :రంగా రెడ్డి జిల్లా బ్యూరో, ఆర్ ఆర్ గౌడ్**

కేశంపేట మండలంలోని పాపిరెడ్డి గూడ గ్రామంలో కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో శ్రీశైలం మృతి చెందాడు. మృతుడిదిది నిరుపేద కుటుంబం కావడంతో అతడితో పాటు,1999-2000 పదవ తరగతి చదువుతున్న తోటి బాల్య మిత్రులు ఆర్థిక సహాయం అందించారు. ఈ సహాయన్నీ బ్యాంకు లో ఫిక్స్ డిపాజిట్ చేసి మృతుడి భార్యకి ఆదివారం అందించారు, మృతుని భార్య ఆర్థిక సాయం చేసినందుకు ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శివ నందు, జహంగీర్, శేకర్, వీరేష్, రమేష్, ఆంజనేయులు, కుమార్, మల్లేష్ పాల్గొన్నారు.

# యస్ యస్ సి పరీక్షలు వ్రాయుచున్న విద్యార్థులకు శుభాకాంక్షలు

ప్రజా గొంతుక ప్రతినిధి నక్కల లింగారెడ్డి అనుముల మండలం

సంవత్సర కాలముగా, ఎంతో శ్రమపడి చదివి మార్చి 18 తేదీ సోమవారం అనగా ఈరోజు యస్ యస్ సి పరీక్షలు వ్రాయుచున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ,ఈ పరీక్షల్లో మంచి ఫలితాలతో ఉత్తీర్ణత సాధించి, ఎంతో శ్రమపడి మిమ్మల్ని చదివిస్తున్న మీ తల్లిదండ్రులకు,మరియు మీకు విద్యనందించిన ఉపాధ్యాయులకు, మంచి పేరు తీసుకురావాలని కోరుకుంటున్నాము శ్రీ ఆంజనేయ ఎలక్ట్రికల్స్%ఢ% శానిటరీ మిర్యాలగూడ రోడ్డు హాలియా



## వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పూర్తి మద్దతు

**తెలంగాణ ఉద్యమకారుల ఫోరం**

యాదాద్రి భువనగిరి మార్చి 17. ప్రజా గొంతుక ప్రతినిధి



వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం. రాష్ట్ర కమిటీ ఆదేశాను సారం ఉమ్మడి నల్లగొండ జిల్లా ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్.కాంగ్రెస్ పార్టీకి పూర్తి మద్దతు ప్రకటిస్తున్నట్టు . ఆదివారం.జిల్లా కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆయన అన్నారు. రాష్ట్ర సాధన కోసం కొట్లాడిన ఉద్యమకారులను గుర్తించిన కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చి పార్లమెంట్ ఎన్నికల గెలుపే లక్ష్యంగా ఉద్యమకారుల ఫోరం పని చేస్తున్నదని ఆయన అన్నారు. ఈ సమావేశంలో భువనగిరి మండల అధ్యక్షుడు. రమేష్ వలిగొండ మండల ఉన్అధ్యక్షులు మారగోని శ్రీనివాస్ గౌడ్ మంటి రమేష్ మంటి లింగయ్య తదితరులు పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన రామదాసు శ్రీనివాస్



ప్రజా గొంతుక / మర్రిగూడ ప్రతినిధి నక్క సిరియాళ

మర్రిగూడ మండలం లోని అజ్జలాపూరం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ ఉపసర్పంచ్ మేగవత్ రామాంజి కుమారుడు జైపాల్ నాయక్ వెడ్స్ ఐశ్వర్య వివాహానికి మర్రిగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామదాసు శ్రీనివాస్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమానికి మర్రిగూడ మండల మాజీ ఎంపీటీసీ వెంకటంపేట బాలయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు జమ్ముల వెంకటేష్ గౌడ్, ఏడు దొడ్ల విష్ణు రెడ్డి, ఎలిమినేటి సత్తిరెడ్డి, మాధగోని శ్రీనివాస, మంత్రి యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన రామదాసు శ్రీనివాస్



ప్రజా గొంతుక / మర్రిగూడ ప్రతినిధి నక్క సిరియాళ

మర్రిగూడ మండలం లోని అజ్జలాపూరం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ ఉపసర్పంచ్ మేగవత్ రామాంజి కుమారుడు జైపాల్ నాయక్ వెడ్స్ ఐశ్వర్య వివాహానికి మర్రిగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామదాసు శ్రీనివాస్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమానికి మర్రిగూడ మండల మాజీ ఎంపీటీసీ వెంకటంపేట బాలయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు జమ్ముల వెంకటేష్ గౌడ్, ఏడు దొడ్ల విష్ణు రెడ్డి, ఎలిమినేటి సత్తిరెడ్డి, మాధగోని శ్రీనివాస, మంత్రి యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలను సందర్శించిన టీజీపీఏ కమిటీ



ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి.ఇరుగు పుల్లారావు

మధిర మండలం కృష్ణాపురం గ్రామం నందు గల మహాత్మా గాంధీ జ్యోతిబాపూలే బాయ్స్ హాస్టల్ నందు విద్యార్థి అస్వస్థతకు గురికాగా విషయం తెలుసుకున్న (టీ జీ పీ ఏ) తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ జిల్లా కమిటీ మరియు మండల కమిటీ సభ్యులు హుటాహుటిన పాఠశాలకు వెళ్లి బాబును మరియు వారి తల్లిదండ్రులను కలిసి బాబు యొక్క యోగక్షేమాలను తెలుసుకొని అక్కడ హాస్టల్లో పరిసరాలను పరిశీలించి అక్కడ ఉన్నటువంటి స్టాఫ్ తో చర్చించి సమస్యలను వారి దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. అదేవిధంగా పక్కనే ఉన్నటువంటి ముదిగొండ ఎస్సీ బాలర గురుకులాన్నీ కూడా సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీజీపీఏ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గొల్లమందల శ్రీనివాసరావు జిల్లా ప్రధాన కార్యదర్శి పొట్ట పింజర్ చిట్టిబాబు మరియు మండల కమిటీ బాధ్యులు మండల ఉపాధ్యక్షులు ఖమ్మం పట్ట రవికుమార్ మండల ప్రధాన కార్యదర్శి దర్శి కిరణ్ మండల జాయింట్ సెక్రెటరీ కనకపుడి రాము రిపోర్టర్ ఇరుగు పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

## మేకల రమేష్ ను సన్మానించిన ఆర్ కె పౌండేషన్

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి.ఇరుగు పుల్లారావు



మధిర రెడ్డి గార్డెన్ నందు ఆర్ కె , ఫౌండేషన్ మూడవ వార్షికోత్సవం సందర్భంగా గ్రామీణ వైద్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎరుపాలెం మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జ్ గా అనేక బాధ్యతలు నిర్వహిస్తూ పలువురికి పలు విధాలుగా సేవ చేస్తున్నటువంటి మేకల రమేష్ యొక్క సేవలను గుర్తించి ఆర్కే ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో మేకల రమేష్ ను సన్మానించడం జరిగింది, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు అనాధలకు అన్ని తామై సేవలందిస్తున్న ఆర్కే ఫౌండేషన్ అధినేత దోర్నాల రామకృష్ణ దంపతులకు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్షికోత్సవానికి వచ్చిన పెద్దలు మీడియా మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్‌కు వరుస షాక్‌లు..

### - కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ ఎంపీ, ఎమ్మెల్యే

ప్రజా గొంతుక :రంగా రెడ్డి జిల్లా బ్యూరో

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు వరుస షాక్‌లు తగులుతున్నాయి. ఓ వైపు ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో కుమార్తె కవితను ఈడీ అధికారులు అరెస్ట్ చేయగా.. మరోవైపు పార్టీలో సీనియర్ నేతలు బీఆర్ఎస్‌ను వీడుతున్నారు. తాజాగా పార్టీకి రాజీనామా చేసిన చేవెళ్ల బీఆర్ఎస్ ఎంపీ రంజిత్ రెడ్డి, ఖైరతాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే దానం నాగేదంర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఏఐసీసీ తెలంగాణ ఇన్‌ఛార్జి దీపాదాస్ దీపాదాస్ మున్షీ సమక్షంలో ఆ ఇద్దరు నేతలు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు.

**ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డేనా..?**

రంజిత్‌రెడ్డి చేవెళ్ల నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తారనే ప్రచారం జరుగుతోంది. మొదట బీజేపీలో ఆయన చేరతారనే ప్రచారం జరిగినా.. ఆ పార్టీ చెవేళ్ల ఎంపీ అభ్యర్థిగా కొండా విశ్వేశ్వర్ రెడ్డిని ప్రకటించింది. దీంతో కాంగ్రెస్ రంజిత్ రెడ్డికి ఎంపీ టికెట్ ఆఫర్ ఇచ్చినట్లు తెలుస్తోంది. వాస్తవానికి పట్నం మహేందర్ రెడ్డి భార్య సునీతారెడ్డి చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తారనే చర్చ జరిగింది. తెలంగాణలో మారుతున్న రాజకీయ పరిణామాలతో సునీత రెడ్డికి మల్కాజ్‌గిరి టికెట్ ఇచ్చి, రంజిత్ రెడ్డిని చెవేళ్ల నుంచి పోటీ చేయించాలనే ఆలోచనలో కాంగ్రెస్ ఉన్నట్లు తెలుస్తోంది.

**ని'దానం'గానే చేరిపోయారుగా..!**



రంజిత్‌రెడ్డితో పాటు ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ కాంగ్రెస్‌లో చేరారు. గతంలో ఆయన కాంగ్రెస్ పార్టీలో మంత్రిగా పని చేశారు. 2018లో ఆయన బీఆర్ఎస్‌లో చేరారు. తాజాగా ఆ పార్టీని వీడి హస్తం గూటికి చేరుకున్నారు. అయితే నిన్న, మొన్నటి వరకూ అబ్బే బీఆర్ఎస్‌ను వీడే ప్రసక్తే లేదన్నట్లుగా చెప్పిన దానం.. నిదానంగా కారు దిగేసి.. కాంగ్రెస్ కండువా కప్పేసుకున్నారు. సికింద్రాబాద్ ఎంపీగా దానం పోటీచేసే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి.

## శ్రీశ్రీశ్రీ పెద్దమ్మ తల్లి స్వామి వారి జాతర మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న శంభీపూర్ క్రిష్ణ

ప్రజా గొంతుక / ధుందిగాల్ మండలం/ మేడ్చల్ జిల్లా/ ప్రతినిధి వినోద్ కుమార్






లికుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మునిసిపాలిటీ పరిధి దుందిగల్ లో ఈరోజు శ్రీశ్రీశ్రీ పెద్దమ్మ తల్లి వారి జాతర మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ గారు...

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతర మహోత్సవ కార్యక్రమంలో పాల్గొనటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు... ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గోపాల్ రెడ్డి, ఆనంద్ కుమార్, పాక్స్ వైస్ చైర్మన్ నల్లూర్ క్రిష్ణ, సీనియర్ నాయకులు చిన్నంగి వెంకటేష్, జక్కుల శ్రీనివాస్ యాదవ్, ఎక్స్ ఎంపిటిసి బండారి మహేష్, ఈ.శ్రీనివాస్, ఈదులకంటి యాదయ్య, దొంతి మహేష్, ఉప్పరి క్రిష్ణ, కొరివి నర్సింగ్ రావు, తలారి రాజు, పిట్ల వెంకటేష్, పిట్లా లక్ష్మన్, పిట్ల సత్యనారాయణ, యువ నాయకులు పిట్ల నరేష్, మోర హరీష్, శివ ముదిరాజ్, నాగరాజు ముదిరాజ్ మరియు నాయకులు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.....

## పాలు శుభకార్యాలలో పాల్గొన్న ఎమ్మెల్యే జారే

ప్రజా గొంతుక మార్చి 17 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి గడ్డం వెంకటేష్



ములకలపల్లి మండలంలో పలు శుభ కార్యములలో పాల్గొన్న అశ్వరావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ.జగన్నాధపురం పంచాయతీ తోగూడెం గ్రామంలో బొడ్రాయి ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్ని,టేకుల గుంపు గ్రామంలో పాండ్రా రమేష్ గారి కుమార్తె ఓనీలా ఫంక్షన్ వేడుకలలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన అశ్వరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ.మాధరం పంచాయతీ రామాంజనేయపురం లో రాజరాజేశ్వరి దేవి ఆలయంలో బిక్ష గారి కుమార్తె అన్న ప్రసన్న కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ.ఈ కార్యక్రమంలో ములకలపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తాండ్ర ప్రభాకర్ ములకలపల్లి మండల మాజీ జెడ్పిటిసి బత్తుల అంజి కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు,స్థానిక కాంగ్రెస్ నాయకులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన కాంగ్రెస్ నాయకులు



పెద్దవంగర మార్చ్ 17(ప్రజా గొంతుక )
పెద్దవంగర మండలం
చిట్యాల గ్రామ ఎస్సీ కాలనీలో మచ్చ రాములు భార్య యాకమ్మ ఇటీవల అనారోగ్యం తో చనిపోయిన సందర్భంగా చిట్యాల ఎస్సీ కాలనీ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు గాదె యాకయ్య,ఈదురు సత్యనారాయణ,ఈదురు చిన్న సైదులు,మదర్,ఈదురు పెద్ద యాకయ్య,సోమయ్య, రాంపాక రాములు,శ్రీకాంత్,
చిన్న వెంకన్న,జబ్బూరి యాకయ్య అందరు కలిసి మచ్చ యాకమ్మ కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ని వడిదొడుకులొచ్చిన కమ్యూనిస్టు పార్టీని కాపాడుకుంటాం ప్రజల పక్షన పోరాడుతాం

**ప్రతిపక్ష పార్టీలను నిర్వీర్యం చేయాలన్న కెసిఆర్ ఎత్తుగడే ఈనాడు ఆయన కొంప ముంచింది**

**. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు**

రంగా రెడ్డి జిల్లా బ్యూరో :ప్రజా గొంతుక

కమ్యూనిస్టు ఉద్యమం ఎన్నో ఒడిదుడుకులను చవిచూసినాదని ఎన్ని అవంతరాలు ఎదురైనా ఎన్ని సవాళ్లు ఎదురైనా కమ్యూనిస్టు పార్టీ ఎదుర్కొన్న కఠినమైన పరిస్థితులు ఏ రాజకీయ పార్టీ ఎదుర్కోలేదని ఎన్ని కష్టాలు వచ్చినా కమ్యూనిస్టు పార్టీని కాపాడుకోవడం కోసం కార్యకర్తలు కష్టపడుతున్నారని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు సాంబశివరావు తెలిపారు

సిపిఐ రంగారెడ్డి జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు రెండవ రోజు ఆదివారం ఆయన పాల్గొని కార్యకర్తలు నిర్దేశించి మాట్లాడారు గత అసెంబ్లీ ఎన్నికలలో కమ్యూనిస్టులతో పొత్తు పెట్టుకోవడానికి వెనకాడిన కేసీఆర్ ఆదివారం ఆ పార్టీతో పొత్తు పెట్టుకునే వాడే లేకుండా పోవడం బాధాకరమని అన్నారు

నేడు కేసీఆర్ పరిస్థితి కుడితిలో పడిన ఎలక లాగా అయిందని అన్నారు అధికారంలో ఉన్నప్పుడు ప్రతి పక్ష పార్టీలను నిర్వీర్యం చేసి రాజకీయంగా పబ్బం గడుపుతున్న కేసీఆర్ ఆదివారం కేసీఆర్ పార్టీకి అదే పరిస్థితులు ఎదురు కావడం తత్యమని ఆయన అన్నారు

ప్రతిపక్ష పార్టీలను నిర్వీర్యం చేయాలన్న కెసిఆర్ ఎత్తుగడే ఈనాడు ఆయన కొంప ముంచుతున్నదని సాంబశివరావు తెలిపారు

కమ్యూనిస్టులకు సీట్లు ఓట్లు ముఖ్యం కాదని ప్రజల పక్షాన నిరంతరం పోరాడే కర్తవ్యం ఒక్కటే కమ్యూనిస్టుల ముందు ఉందని ఆయన తెలిపారు రాబోయే కాలంలో విప్లవ పోరాటాలకు



నాంది పలికి కార్మిక వర్గ పోరాటాలు రైతు కూలీల పోరాటాలను నిర్వహిస్తామని ఆయన తెలిపారూ

కార్యక్రమంలో పాల్గొన్నవారు రాష్ట్ర సిపిఐ రాష్ట్ర నాయకుడు శంకర్ నారాయణ సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆందోజు రవీంద్ర చారి సిపిఐ కంట్రోల్ కమిషన్ సభ్యుడు పుస్తకాల నర్సింగరావు సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు పానుగంటి పర్వతాలు ఎం యాదిరెడ్డి సయ్యద్ అప్సర్ పై మీద ఓరుగంటి యాదయ్య జిల్లా కార్యవర్గ సభ్యులు కే రామస్వామి సామిడి శేఖర్ రెడ్డి ప్రభు లింగం బుద్ధుల జంగయ్య ఎం శ్రీను పబ్బతి లక్ష్మణ్ నీలమ్మ ఎం కిషోర్ సిపిఐ మండల కార్యదర్శి నర్రగిరి జిల్లా సమితి సభ్యుడు ఆర్ యాదగిరి తదితరులు పాల్గొన్నారు

## జిల్లాలో అమలులోకి వచ్చిన ఎన్నికల ప్రవర్తన నియమావళి



ప్రజా గొతుక గద్వాల టౌన్...........

భారత ఎన్నికల కమిషన్ పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు సంబంధించిన షెడ్యూల్ విడుదల చేసినందున జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి వెంటనే అమలులోకి వచ్చిందని జిల్లా ఎన్నికల అధికారి , కలెక్టర్ బి. యం. సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికలకు సంబంధించిన నోటిఫికేషన్ ఏప్రిల్ 18 న వస్తుందని, ఏప్రిల్ 18 నుండి 25వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఏప్రిల్ 26వ తేదీన నామినేషన్ల స్క్రూటీని , ఏప్రిల్ 29 వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఉంటుందని అన్నారు. మే 13న పోలింగ్, జూన్ 4వ తేదీన కౌంటింగ్ నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలియజేశారు.

జిల్లాలో నాగర్ కర్నూల్ (యస్సి ) పార్లమెంటు నియోజకవర్గానికి సంబంధించిన ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు అవసరమైన పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని, గద్వాలలో 303, అలంపూర్ లో 290 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. జిల్లాలో మొత్తం 4,94,945 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారని, ఇందులో 2,43,353 మంది పురుషులు, 2,51,573 మంది మహిళలు, 19 మంది ట్రాన్స్ జెండర్లు ఉన్నారని తెలిపారు. గద్వాల నియోజకవర్గంలో 1,25,356 మంది పురుషులు, 1,30,499 మంది మహిళలతో పాటు 11 మంది ట్రాన్స్ జెండర్లు కాగా, అలంపూర్ లో 1,17,997 మంది పురుషులు, 1,21,074 మంత్రి మహిళలు, 8 మంది ట్రాన్స్ జెండర్లు గలరని తెలిపారు.

భారత ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు ఎన్నికల ప్రవర్తన నియమావళిని తూ.చ. తప్పకుండా అమలు చేయడం జరుగుతుందని, దీనికి ప్రతి ఒక్కరు తమ వంతు సహకారం అందించాలని జిల్లా ఎన్నికల అధికారి బి.యం.సంతోష్ కోరారు.

నేటి నుండి పదవ తరగతి పరీక్షలు.....

# ఘనంగా ముగిసిన ధ్వజస్తంభ నాగదేవతల ప్రతిష్ట మహోత్సవములు

ప్రజా గొంతుక గద్వాల టౌన్..........

జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల పట్టణ సమీపంలోని నది అగ్రహారం వద్ద గల శ్రీ కళ్యాణ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయంలో మూడు రోజులపాటు జరిగిన ధ్వజస్తంభ నాగదేవత ల ప్రతిష్ట కార్యక్రమాలు ఘనంగా ముగిశాయి. మూడు రోజులపాటు జరిగిన ఈ మహోత్సవాలను ఆలయ నిర్వహకులు భక్తులు కలసి రంగ రంగ వైభవంగా భక్తిశ్రద్ధలతో జరిపారు.మూడు రోజులపాటు ఆలయ ప్రాంగణం మొత్తం హోమములు, పుణ్యవచనములు, అగ్ని ప్రతిష్టాపన, జలాధివాసము, శాంతిహోమం, మహా పూర్ణాహుతి,ప్రతిష్టాపన. మహా మంగళహారతి తదితర కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించడం జరిగింది. ఈ మహోత్సవములలో భాగంగామొదటి రోజైన గురువారం నాడు ఉదయం ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవాలు ప్రారంభం అయ్యాయి. స్వస్తిశ్రీ శోభాకృత నామ సంవత్సరం ఫాల్గుణ ఈనెల 14న గురువారం నాడు ఉదయం పుణ్యా వచనం, మాతృక పూజనం యాగశాల ప్రవేశం, గౌరసర్ప వీకనం, దేవత ఆహ్వానం, అగ్ని ప్రతిష్టాపన. శాంతి హోమం, జలాధివాసము, స్వస్తి, మహా మంగళహారతి తదితర కార్యక్రమాలు నిర్వహించారు. రెండవ రోజు కార్యక్రమంలో భాగంగా ఈనెల 15న శుక్రవారం ఉదయం ఆవాహిత దేవత హోమం, ధాన్యాదివాసం. మహాస్నపనం, శయ్యాదివాసం, స్వస్తి, మహా మంగళహారతి తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈనెల 16న శనివారం ఉదయం శాంతి హోమం, గర్త పూజ, అమృత సిద్ధి యోగం లో యంత్ర, ధ్వజ, గరుడ, నాగ ,బలిపీఠ, ప్రతిష్ట, ప్రాణ ప్రతిష్ట ,బలిహరణం ,నేత్ర నీలనం, మహా పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ పూజాది కార్యక్రమాలు ఆలయ పూజారి ప్రసన్న చారి ఆధ్వర్యంలో ఇతర పూజారులతో కలిసి నిర్వహించడం జరిగింది. ఈ ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



పూజాది కార్యక్రమాల అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఈ పూజాది కార్యక్రమాలు, ప్రతిష్టాపనలు, అన్నదానం తదితర కార్యక్రమాలు జరిగాయి. ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమాల్లో భాగంగా నిర్వహిస్తున్న ఈ మొదటి రోజు గురువారం, రెండవ రోజు శుక్రవారం , మూడవరోజు శనివారం నాడు జరిగిన కార్యక్రమాలకు భక్తులు పెద్ద సంఖ్యలో దేవాలయానికి వచ్చి ఈ కార్యక్రమాలలో భక్తిశ్రద్ధలతో భక్తులు పాల్గొన్నారు. గద్వాల పట్టణ ప్రజలతోపాటు పరిసర గ్రామాల ప్రజలు ఈ కార్యక్రమాలకు వచ్చారు. మూడు రోజులపాటు జరిగిన ఈ మహోత్సవములు రంగ రంగ వైభవంగా నిర్వహించారు.

## ఒత్తిళ్లకు గురికావద్దు ...
## ఎంఈఓ బుచ్చా నాయక్

మనోహరాబాద్ 17మార్చ్(ప్రజా గొంతుక)



నేటి నుండి పదవ తరగతి పరీక్షలు ప్రారంభం అవుతున్నందునా ఎవ్వరు కూడా ఒత్తిళ్లకు గురికావద్దని మెదక్ జిల్లా మనోహరాబాద్ మండల విద్యాధికారి బుచ్చా నాయక్ అన్నారు.మండలంలో మనోహరాబాద్,కాళ్ళకల్ ఉన్నత పాఠశాలల్లో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు.ఈ పరీక్షలకు మొత్తం 306 మంది విద్యార్థులు హాజరు కానున్నట్లు,వారిలో 145 మంది బాలురు కాగా 161 మంది బాలికలు ఉన్నారన్నారు.ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పరీక్ష కొనసాగనున్నదని,చివరి నిమిషంలో వచ్చే విద్యార్థుల కోసం ఐదు నిమిషాలు అదనపు సమయం కేటాయించినట్లు వారు తెలిపారు.9:35 గంటలకు గేట్లు మూసివేస్తారన్నారు.పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు కావాల్సిన అన్ని ఏర్పాట్లు చేసినట్లు,ఎవ్వరు కూడా ఎలాంటి భయాందోళనలకు గురికావద్దని,నిర్ణీత సమయం కన్నా ముందే కేంద్రాలకు చేరుకోవాలని,పరీక్ష రోజు అధిక ఆహారం కాకుండా అల్పాహారం తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు.

# ఆర్ ఎఫ్ సి ఎల్ కంపెనీలో పనిచేసే కార్మికులకు చట్టబద్ధ హక్కులు కల్పించాలి .ఐ కృష్ణ .

ప్రజా గొంతుక న్యూస్/పెద్దపల్లి

పెద్దపెల్లి జిల్లా కాంట్రాక్టు కార్మికుల సంఘం ( ఐఎఫ్ టి యు) ఆర్ ఎఫ్ సి ఎల్ బ్రాంచి సమావేశం గోదావరిఖని ఐ ఎఫ్ టీ యు కార్యాలయంలో నిర్వహించారు.

ఈ సమావేశంలో పెద్దపెల్లి జిల్లా కాంట్రాక్టు కార్మికుల సంఘం ( ఐ ఎఫ్ టీ యు) జిల్లా అధ్యక్షులు ఐ కృష్ణ మాట్లాడుతూ, రామగుండం ఎరువుల కర్మాగారంలో సుమారు మూడు సంవత్సరాల నుండి కాంట్రాక్టు కార్మికులు పనిచేస్తున్నారు.

కంపెనీలో కార్మికులు తమ రక్తాన్ని చెమటగా మార్చి ఎరువుల ఉత్పత్తి చేసి దేశంలోని రైతాంగానికి సప్లై చేస్తూ వందల కోట్ల రూపాయలు లాభాలు గడిస్తున్నారు.

ముఖ్యంగా బ్యాగర్స్ ,స్టిచ్చర్స్ కార్మికులకు ప్లాంట్లో ఎలాంటి మౌలిక సదుపాయాలు లేకుండా అనేక ఇబ్బందులు పడుతున్న పరిస్థితి ఉన్నది.

ప్రభుత్వ జీవోల ప్రకారం కనీస వేతనాలు చట్టబద్ధ హక్కులు అమలు కావడం లేదని అన్నారు.

26 రోజులు పని దొరకడం లేదని చేసిన పనికి సరైన వేతనాలు రావడం లేదని అన్నారు.

ఈ యొక్క కార్మికుల సమస్యలపై అనేకసార్లు కంపెనీ యాజమాన్యాలకు కాంట్రాక్టర్లకు లేబర్ అధికారులకు విన్నవించినప్పటికీ పట్టించుకోకుండా ఆర్ ఎఫ్ సి ఎల్ యాజమాన్యం మరియు కాంట్రాక్టర్స్ కార్మికుల శ్రమదోపిడికి పాల్పడుతున్నారు.

ఇప్పటికైనా ఆర్ ఎఫ్ సి ఎల్ యాజమాన్యం ,కాంట్రాక్టర్స్ ఈ కార్మికుల సమస్యలను పట్టించుకోవాలని కార్మికులకు 26 రోజుల పని దినాలు కల్పించాలని కనీస వేతనాల జీవో లను మౌలిక సదుపాయాలను అమలు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

యాజమాన్యం కాంట్రాక్టర్స్ కార్మికుల సమస్యలు పరిష్కరించని పక్షంలో ఇతర కార్మిక సంఘాలను కలుపుకొని కార్మికులు సమ్మె చేయడానికైన సిద్ధంగా ఉన్నారని జరగబోయే పరిణామాలకు యాజమాన్యం కాంట్రాక్టర్లే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.

ఈ సమావేశంలో ఐఎఫ్ టియు జిల్లా అధ్యక్షులు ఈ నరేష్, ఆర్ ఎఫ్ సి ఎల్. ఐ ఎఫ్ టి యు బ్రాంచి నాయకులు అయిత శ్రావణ్, పయ్యావుల శ్రీకాంత్, మల్యాల సతీష్,





సారం సంజీవ్, ఆకుల రాకేష్, నల్గొండ సతీష్, వెంగళ శ్రీనివాస్, తాడూరు శ్రీకాంత్,వేణు,బైరీ రాకేష్,ఆకుల రమేష్,పల్లె శ్రావణ్,మారం తిరుపతి. తదితరులు పాల్గొన్నారు.

## చిన్ననాటి స్నేహితురాలికి ఆర్థిక సహాయం అందించిన మిత్రబృందం

ప్రజా గొంతుక న్యూస్/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ప్రతినిధి





భద్రాచలం పట్టణంలోని నన్నపనేని మోహన్ హై స్కూల్ 91-92 సంవత్సరం విద్యను అభ్యసించిన మిత్రులలో ఒక స్నేహితురాలి అనారోగ్య రీత్య ఇబ్బందులు పడుతుందని తెలుసుకున్న మిత్ర బృందం స్నేహమేరా జీవితం స్నేహమేరా శాశ్వతం అనే విధంగా మా మిత్రురాలి కి మేమున్నామని ముందుకు వచ్చి హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం, ఇంట్లో నిత్యవసర సరుకులు నిమిత్తం,తను ఉంటున్న ఇంటి అద్ద నిమిత్తం, అన్ని విధాల అందరూ తలో చేయి వేసి వారి కుమార్తెకు అందజేసినాము, మా అమ్మగారికి అనారోగ్య రీత్యా మాకు అన్ని విధాల ఆదుకున్న మా అమ్మగారి మిత్ర బృందానికి ధన్యవాదాలు అని మా స్నేహితురాలు కుమార్తె తెలియజేసినది, ఈ యొక్క కార్యక్రమంలో రూ తు రోజా, నాగాంబిక, లలిత, చీకట్ల శరత్ బాబు, దేగల కిరణ్ కుమార్, రాయల జయదేవ్, కదాలి నాగరాజు. పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షుడిగా లక్ష్మీనారాయణ...

ప్రజా గొంతుక న్యూస్ నర్మెట//...



కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కన్నెబోయిన గూడెం మాజీ సర్పంచ్ రాజబోయిన లక్ష్మీనారాయణ ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు కొమ్మూరు ప్రతాపరెడ్డి చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్న లక్ష్మీనారాయణ మాట్లాడుతూ తనకు అప్పగించిన బాధ్యత పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు రానున్న ఎన్నికల్లో పార్టీ గెలుపుకు కృషి చేస్తానని తన నియామకానికి సహకరించిన నాయకులకు, కార్యకర్తలకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బండి అశోక్ ,బైరగోని సురేందర్, పండ్ల బాల నర్సు, సారాబు మధు, బైరగొని లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## రెచ్చిపోతున్న మట్టి మాఫియా.
## ఆగని మొరం అక్రమ రవాణా



ప్రజాగొంతుక/హుజురాబాద్/జమ్మికుంట

జమ్మికుంట మండలంలో అక్రమ మొరం దందా యదేచ్చగా కొనసాగుతుంది. కొందరు అక్రమార్కులు సహజ సంపదను కొల్లగొట్టి ఆదయ వనరుగా మార్చుకుంటున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండానే తవ్వకాలు సాగిస్తుండడంతో లక్షల రూపాయల్లో ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడుతుంది. జమ్మికుంట మండలంలోని పెద్ద%శీ%పల్లి గ్రామ శివారులో కొందరు అక్రమార్కులు అనుమతులు లేకుండానే మొరం మట్టి తవ్వేస్తున్నారు. ఈ అక్రమ దందా వ్యాపారంలో ఉన్న జెసిబి ఓనర్స్, ట్రాక్టర్ల ఓనర్స్, ఈ దంద చేయడం ఆచార్యానికి గురిచేస్తుంది. అయితే వ్యవసాయానికే వాడుకోవాల్సిన ట్రాక్టర్లను ఈ అక్రమ మోరం ద%శీ%ధా కు వినియోగించడం, ఈ వ్యవహారాన్ని చూసి చూడనట్టుగా అధికారులు వ్యవహరించడం పై పలు విమర్శలు గుప్పుమంటున్నాయి. ఒక్కో ట్రాక్టర్ లోడు మొరం మట్టికి రూ. వెయ్యి నుండి 1500 రూ. వరకు వసూలు చేసుకుంటున్నారు. లక్షల రూపాయల్లో అక్రమార్చన చేస్తూ మూడు పువ్వులు ఆరు కాయలుగా తమ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. రెవెన్యూ అధికారులు అక్రమ మరో మట్టిని పట్టుకున్న పాపాన పోలేదు.

## పార్లమెంటు ఎన్నికల ప్రక్రియ (కోడ్) ముగిసే వరకు ప్రజావాణి కార్యక్రమం రద్దు

**-జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:



జిల్లాలో పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రక్రియ (కోడ్ ) ముగిసేంతవరకు ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.తదుపరి ప్రజావాణి కార్యక్రమ తేదీల వివరాలను ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత వెల్లడించడం జరుగుతుందని అన్నారు.కావున జిల్లాలోని ప్రజలు ఈ విషయాన్ని గమనించి ఎన్నికల కోడ్ ముగిసేంతవరకు ప్రజావాణి కొరకు కలెక్టర్ కార్యాలయం కు రావద్దని ఆయన కోరారు.

# ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని రక్షించుకోవడమే లక్ష్యంగా ఉద్యమిద్దాం

## ప్రజాస్వామ్య పరిరక్షణ సమితి పిలుపు

ప్రజా గొంతుక ప్రతినిధి,కోరుట్ల

ప్రజాస్వామ్య విలువలు, లౌకిక సూత్రాలకు కట్టుబడి శాంతి,సామరస్యం ,సమానత్వాన్ని కాపాడటానికి ఆవిర్భవించిన పౌర సమాజ సంస్థ ప్రజాస్వామ్య పరిరక్షణ సమితి అని భావ సారూప్యత కలిగిన మేధావులు,ప్రజాస్వామ్య వాదులు కలిసి ప్రజాస్వామ్యాన్ని,రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడానికి ఉద్యమిద్దామని సమితి నిజామాబాద్ జిల్లా కన్వీనర్ డాక్టర్ రవీంద్రనాథ్ సూరి పిలుపునిచ్చారు. ఆదివారం సి ప్రభాకర్ స్మారక గ్రంథాలయంలో ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు పేట భాస్కర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో డాక్టర్ సూరి మాట్లాడుతూ కుల,మత భాషల పరంగా విద్వేషాలు రెచ్చగొట్టే వాళ్లకు ఓటు ద్వారా సరైన గుణపాఠం చెప్పాలని మన సమాజ భవిష్యత్తును కాపాడుతూ నవ సమాజ నిర్మాణానికి దోహదపడలన్నారు.

**డాక్టరేట్ అవార్డు గ్రహీత పేట భాస్కర్ కు ఘన సన్మానం**

ఈ సందర్భంగా డాక్టరేట్ అవార్డు గ్రహీత సామాజిక ఉద్యమ నేత పేట భాస్కర్ ను ప్రజాస్వామ్య పరిరక్షణ సమతి నాయకులు ఘనంగా సన్మానించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలకు భాస్కర్ ఎదగాలని వారి వెన్నంటే వుంటామని పలువురు నాయకులు



పేర్కొన్నారు.

ఈసమావేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణ సమితి నిజామాబాద్ పార్లమెంట్ స్థాయి కో-ఆర్డినెటర్ షేక్ హుస్సేన్,నాయకులు చెన్న విశ్వనాథం, చింత భూమేశ్వర్,ఎం డి ఇలాయాస్ ఖాన్,మహ్మద్ షేక్,రాస భూమయ్య, సుతారి రాములు,పిట్టల నారాయణ, షాహేద్ మహ్మద్ షేక్,రామిండ్ల రాంబాబు, ముఖ్రం,జావిద్ శంబోజి మధు,శనిగారపు రాజేష్, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## షాది ఖానా అభివృద్ధి పనులకు నిధుల మంజూరు




**నిధుల మంజూరు చేసిన జువ్వాడి నర్సింగరావు కృష్ణారావు**

ప్రజా గొంతుక ప్రతినిధి,కోరుట్ల

కోరుట్ల పట్టణంలో గల షాదీఖాన అభివృద్ధి కోసం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి సూచన మేరకు తెలంగాణ ప్రభుత్వం 38 లక్షల నిధులు మంజూరు చేయడం జరిగింది ఇట్టి నిధుల మంజూరు కోసం కృషి చేసిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు జువ్వాడి కృష్ణారావు లకు మైనార్టీ సోదరులు మహమ్మద్ జలీల్ మహమ్మద్ ఇలియాస్ అబ్దుల్ గఫార్ అబ్దుల్ ముజీబ్ అబ్దుల్ కరీం అబ్దుల్ కాసిం మహమ్మద్ ముజాహిద్ లు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు తెలియజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా షాది ఖానా అభివృద్ధి పనుల కోసం పలుమార్లు అధికారులకు ప్రజాప్రతినిధులకు విన్నవించుకున్న ఎవరు పట్టించుకోలేదని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మైనార్టీలకు తగిన ప్రాధాన్యత ఇస్తూ నిధులు మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు మహమ్మద్ జలీల్ మహమ్మద్ ఇలియాస్ అబ్దుల్ గఫార్ అబ్దుల్ ముజీబ్ అబ్దుల్ కరీం అబ్దుల్ కాసిం మహమ్మద్ ముజాహిద్ తదితరులు పాల్గొన్నారు

# ముందస్తు ప్రణాళికతోనే ప్రశాంతంగా ఎన్నికలు జరగాలి.....!

**రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్.**

ప్రజా గొంతుక/గోదావరిఖని ప్రతినిధి :

రాబోయే జనరల్ ఎన్నికల చట్టాలు, ఎన్నికల ప్రవర్తనా నియమావళికి సంబంధించి అవగాహన కల్పించేందుకు కమిషనరేట్ పరిధిలోని పోలీసు అధికారులకు రామగుండము పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్.,(ఐజి) ఎన్నికల శిక్షణ సమావేశం రామగుండము పోలీస్ కమిషనరేట్ లో నిర్వహించారు.

ఈ సందర్భంగా సిపీ మాట్లాడుతూ .... రానున్న జనరల్ ఎన్నికలకు పటిష్టమైన భద్రత ఏర్పాటు చేయాలని దానికి అధికారులు, సిబ్బంది సిద్ధంగా ఉండాలని సిపి అన్నారు.అధికారులంతా ఎన్నికల నియమావళి కి లోబడి పనిచేయాల్సి ఉంటుందని, ఎన్నికల డ్యూటీ చేస్తున్నటువంటి అధికారులు మోడల్ కోడ్ అఫ్ కండక్ట్ లో గల అంశాలపై, ఎన్నికల బందోబస్తు, ఎన్నికల ప్రవర్తన నియమావళి, సిబ్బంది మోహరింపు, కేంద్ర బలగాలతో సమన్వయ%శీ% తదితర అన్ని అంశాలపై పోలీసు అధికారులకు స్పష్టత ఉండాలి అన్నారు దానికి అనుగుణంగా పోలీసు అధికారులు ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు.రాబోయే ఎన్నికలకు సంబంధించి పోలీస్ అధికారులకు ఎన్నికల నియమావళి పట్ల ఎటువంటి అవగాహనా రాహిత్యం లేకుండా, వారికి గల పలు సందేహాలను నివృత్తి చేసేందుకు శిక్షణ ఇవ్వడం జరుగుతుంది అని తెలిపారు.ప్రతి ఎన్నికల్లో కొత్త సవాళ్లు ఎదురవుతాయని ఎన్నికలు పారదర్శకంగా జరిగేందుకు పటిష్టమైన భద్రతను ఏర్పాటు చేయాలన్నారు.క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు వల్నరబుల్ పోలింగ్ ప్రాంతాలకు గుర్తింపు పట్ల స్పష్టత ఉండాలని, ఎన్నికల నిర్వహణలో పోలీస్ పాత్ర భద్రత దళాల మోహరింపు నామినేషన్ దాఖల నుండి ప్రచారం పోలింగ్ రోజు నిర్వహణ తదితర అంశాలపై చేపట్టే ప్రణాళికలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సమస్యత్మక, సున్నితమైన పోలింగ్ కేంద్రాల వద్ద ఎలా శాంతి భద్రతను పర్యవేక్షించాలి, ఎన్నికల నిర్వహణలో ఎదురయ్యే సవాళ్లు చేపట్టవలసిన ప్రత్యేక చర్యలు, ప్రత్యేక బందోబస్తు పై సూచనలు చేశారు.సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని గత ఎన్నికల్లో అమలు చేసిన గుడ్ ప్రాక్టీస్ ను అమలు చేయాలన్నారు. ఎన్నికల నిర్వహణకు ముందే ఈ విధంగా అయినా ప్రణాళిక సిద్ధం చేసుకోవడం వల్ల ఎన్నికల నిర్వహణ మరింత సులభతరంగా ఉంటుందని అన్నారు.ఎన్నికలను శాంతియుతంగా,



నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు ఉత్తమ విధానాలు, పారదర్శకత పాటించాల్సిన అవసరాన్ని వివరించారు.గత ఎన్నికల సంబంధిత నేరాల చరిత్ర ఉన్నవారు, రౌడీషీటర్లు, ఎన్నికల్లో శాంతికి విఘాతం కలిగించే వారి జాబితా సిద్ధం చేసుకోవాలి. వారికి కౌన్సిలింగ్ నిర్వహించి వారిని సంబంధిత అధికారుల ముందు బైండోవర్ చేయాలి.

తమ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉన్నటువంటి ఆయుధ లైసెన్స్ కలిగిన వారి వద్ద నుండి ఆయుధాలను డిపాజిట్ చేపించాలని ఆదేశించారు.

ఎన్నికల సమయంలో నగదు, మద్యం అక్రమ రవాణా, అనుమానిత వాహనాల తనిఖీ, పోలింగ్ స్టేషన్ల నిర్వహణ తదితర భద్రతా సంబంధిత అంశాలను సీపీ తెలిపారు, రామగుండం కమిషనర్ పరిధిలోని ఈరోజు నుండి వారం రోజులపాటు పోలీస్ అధికారులకు తరువాత %ూూ×, ఎజ, ్రాజ% లకు ఎన్నికల సంబంధించి శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

ఈ సమావేశంలో రెండు జిల్లాలకు సంబంధించిన ఏసీపీలు సిఐలు, ఎలక్షన్ సెల్ సీఐ,ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

## కళ్యాణ మండప అభివృద్ధి కాంప్లెక్స్ నిర్మాణ నిధుల మంజూరు పట్ల హర్షం వ్యక్తం చేసిన ఆర్యవైశ్య నేతలు



ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల :

కోరుట్ల పట్టణంలో గల తిరుమల తిరుపతి దేవస్థాన కళ్యాణ మండప అభివృద్ధి అనుబంధ కాంప్లెక్స్ నిర్మాణం కోసం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు సూచన మేరకు 70 లక్షల 50 వేల రూపాయల నిధులు మంజూరు చేయడం పట్ల పట్టణ ఆర్యవైశ్య సంఘ నేతలు అల్లాడి శ్రీనివాస్ కోటగిరి ప్రసాద్ పడిగల శ్రీనివాస్ నేటి శ్రీనివాస్ నేటి శ్రీకాంత్ ఉప్పగండ్ల అశోక్ రేగొండ మహేష్ మంచాల మహేష్ గుడిసె శ్రీనివాస్ ఎల్లంకి శివ నీలి శ్రీధర్ జిల్లా శ్రీనివాస్ బుస రాజు లు హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణ మండప అభివృద్ధి అనుబంధ కాంప్లెక్స్ నిర్మాణం కోసం నిధులు మంజూరు కావడం అభినందనీయమని కొనియాడారు పట్టణ ఆర్యవైశ్య సంఘ నేతలు అల్లాడి శ్రీనివాస్ కోటగిరి ప్రసాద్ పడిగల శ్రీనివాస్ నేతి శ్రీనివాస్ నేతి శ్రీకాంత్ ఉప్పగండ్ల అశోక్ రేగొండ మహేష్ మంచాల మహేష్ గుడిసె శ్రీనివాస్ ఎల్లంకి శివ నీలి శ్రీధర్ జిల్లా శ్రీనివాస్ బుస రాజు తదతరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన దుద్దిళ్ల శ్రీను బాబు



పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం సెంటనరికాలనీలోని సింగరేణి ఫంక్షన్ హాల్లో నవాబు పేట గ్రామ శాఖ అధ్యక్షుడు అయిందాల కొమురయ్య కుమార్తే వివాహనికి దుద్దిల్ల శ్రీను బాబు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ డైరెక్షన్లోనే కవిత అరెస్ట్

ప్రజా గొంతుక న్యూస్/బోనకల్ ప్రతినిధి మంద అశోక్

**బీఆర్ఎస్ బిజెపిలు రెండూ ఒక్కటే.బీపీ నాయక్**



బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖరరావు కూతురు కవితను ఈడి అరెస్టు చేసిన సంగతి అందరికీ తెలిసినదే.

అయితే కవిత అరెస్టుకు సంబంధించి కాంగ్రెస్ నాయకులు బీపీ నాయక్ విచిత్రంగా స్పందించారు.

కేసీఆర్ ప్లాన్ ప్రకారం కవిత అరెస్టు జరిగినదని, బిజెపితో కుమ్మకు రాజకీయాల్లో ఇదొక కొత్త నాటకం అని, అరెస్టు ద్వారా అటు బిజెపి అవినీతిపరులను అరెస్టు చేసే గొప్ప ప్రభుత్వమని, ఇటు బీఆర్ఎస్ కూడా తెలంగాణ నాయకుల పైన ఢిల్లీ నాయకుల పెత్తనం ఏంటని సెంటిమెంటును రగలిస్తూ పార్లమెంట్ ఎన్నికల్లో మైలేజ్ ఉంటుందని ఉపయోగ పరస్పరం ఒకరినొకరు మేలు చేసుకోవడానికి ఆడుతున్న సరికొత్త డ్రామా అని చెప్పారు.మోడీకి మేలు చేయడానికి, మోడీకి వ్యతిరేకంగా ఓటును చీల్చడానికి కేసీఆర్ జాతీయ కూటమి కోసం ప్రయత్నాలు చేశారని, బండి సంజయ్ లాంటి మెరిట్ కోట నాయకులను బిజెపి సారధ్య బాధ్యతల నుండి తప్పించారన్న సంగతిని గుర్తు చేస్తూ, బీఆర్ఎస్ బిజెపిలు దండుపాళ్యం బ్యాచ్ మాదిరిగా శిఖండి రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ ప్రజలందరూ ఈ డ్రామాలను, కుట్రను గమనిస్తున్నారని, కవితను అరెస్టు చేసిన సానుభూతి రాదని, బిజెపికి ఓట్లు రావని తేల్చి చెప్పారు.

## శ్రీశైలంలో నిత్య అన్నదాన కార్యక్రమానికి 25వేల రూ''' ఇచ్చిన సాయి కృష్ణారెడ్డి



**మౌనస్వామి ఆశ్రమం మఠాధిపతి శివస్వామికి 25 వేల రూపాయలు అందజేయడం జరిగింది**

ప్రజాగొంతుక//ప్రతినిధి//మహేశ్వరం//మార్చి17 (చిక్కిరి శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సుమిత్ర రామిరెడ్డి కుమారుడు సాయి కృష్ణారెడ్డి శ్రీశైలంలో జరుగుతున్నటువంటి నిత్య అన్నదాన కార్యక్రమానికి తన వంతు సహాయంగా మఠాధిపతి శివస్వామికి 25 వేల రూపాయలు ఇవ్వడం జరిగింది నిత్య అన్నదానం చేస్తున్నందుకుగాను శివ స్వామిని అభినందించడం జరిగింది

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మనాలి ఠాకూర్



ప్రజా గొంతుక/గోదావరిఖని ప్రతినిధి :

పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం సోమనపల్లి గ్రామంలో మెడివిల్లి దేవమ్మ - క్రీస్తు శేషులు మల్లేష్ కూతురు వివాహానికి రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి ఠాకూర్ హాజరై నూతన వధూవలని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపినారు.ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు గుంట హనుమంతు,కోఆర్డినేటర్ గాదె సుధాకర్ పటేల్, అధికార ప్రతినిధి మడ్డి తిరుపతి గౌడ్,కత్తెరమళ్ళ తిరుపతి ఆర్ఎంపీ డాక్టర్, యూత్ ఓల్లెపు సాయి, పోచంపల్లి భూమయ్య, మిడివెల్లి కమలాకర్,మర్రి రాజ్ కుమార్,తదితరులు ఉన్నారు.

## పలు వివాహ కార్యక్రమాలలో పాల్గొన్న అందెల



ప్రజాగొంతుక//ప్రతినిధి//
మహేశ్వరం//మార్చ్17 (చిక్కిరి శ్రీకాంత్)
మహేశ్వరం నియోజకవర్గంలో పలో వివాహ మహెూత్సవం వేడుకలలో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ అందెల శ్రీరాములు యాదవ్

## ఎయిడ్స్ రహిత భారత్ నిర్మిద్దాం






### ఆశ మిత్రకొండ య్య కు అభినందనా పురస్కారం.

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి.ఇరుగు పుల్లారావు

ఆల్ ఇండియా ఎన్జీవో అసోసియేషన్ డైరెక్టర్ కే బాలరాజు.

మధిర రెడ్డి గార్డెన్ లో ఆర్కే సేవా ఫౌండేషన్ వార్షికోత్సవ అవార్డు ఫంక్షన్ లో ప్రముఖ సామజిక సేవా కులు జానపద కళాకారుడు ( ఆరోగ్య పర్యవేక్షకుడు )లంకా కొండ య్య కు ఎయిడ్స్ అవగాహన కార్యక్రమలు ఎయిడ్స్ బాధితుల కుటుంబాలకు సహాయం చేపిస్తున్నందుకు ఆర్కే ఫౌండేషన్ తరుపున ఉత్తమ సేవా పురస్కారం ఆల్ ఇండియా ఎన్జీవోఅసోసియేషన్ డైరెక్టర్ ప్రముఖ సామాజిక వేత్త (గుంటూరు పట్టణం )కొడవటికంటి బాలరాజు మరియు ప్రముఖ సామాజిక వేత్త విశ్రాంతి ఎంపీడీఓ మాధవరపు నాగేశ్వరావు ఆర్కే ఫౌండేషన్ నిర్వహు కులు సామాజిక సేవా దంపతులు దోర్నాల జోతి రామ కృష్ణా చేతులు మీద గా జాతీయ పురస్కారం అందుకున్న రు అనంతరం సభకు హాజరు ఐనా ప్రజా నీకం నిమిత్తం లంకా కొండయ్య ఏర్పాటు చేసినా ఎయిడ్స్ బులటెన్ పెద్ద లు చేతులు మీద గా ఆవిష్కరణ చేసినారు.ఈ కార్యక్రమం లో ఆజాద్ యూత్ ఫౌండేషన్ డైరెక్టర్ చే జెర్ల మల్లికార్జున్ వివిధ జిల్లా లనుండి వచ్చిన వివిధ ఎన్జీవో సంఘు%శీ% డైరెక్టర్ లు పాల్గొన్నారు.

## చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి పై నిరసన సెగ



### బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసినందుకు మహేశ్వరం మండల కేంద్రంలో దిష్టిబొమ్మ దహనం చేసిన నాయకులు

ప్రజాగొంతుక//ప్రతినిధి// మహేశ్వరం//మార్చి17 (చిక్కిరి శ్రీకాంత్)

చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వానికి మరియు ఎంపీ పదవికి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరడంతో మహేశ్వరం నియోజకవర్గం లోని మహేశ్వరం మండల కేంద్రంలో ఎంపీ రంజిత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు

## వర్కింగ్ జర్నలిస్ట్ ఆప్ ఇండియా వనపర్తి జిల్లా సమావేశం



### యూనియన్ అధ్యక్షులు ఆర్ బాలరాజు ఆధ్వర్యంలో

**ప్రజా గొంతుక దినపత్రిక వనపర్తి జిల్లా.....**

వనపర్తి జిల్లా కేంద్రంలోనిజంగిడిపూరం యాదవ కమ్యూనిటీ భవనంలో డబ్ల్యూ జె ఐ యూనియన్ సమావేశం నిర్వహించడం జరిగిందిఈ సమావేశం లో వర్కింగ్‌జర్నలిస్టు ఆప్ ఇండియా తెలంగాణరాష్ట్ర శాఖ వనపర్తి జిల్లా నూతన ప్రధాన కార్యదర్శిగా వనపర్తి ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు కానమోని అంజనేయులు నుఏకగ్రీవంగ ఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ఎన్నో సమస్యల పట్ల పరిష్కారానికై ప్రతినిత్యం పనిచేస్తానని వర్కింగ్ జర్నలిస్ట్ గా ఉన్న ప్రతి ఒక్కరికి సమన్వయం జరిగేలా చూస్తానని వర్కింగ్ జర్నలిస్టుల ఐక్యతను కాపాడుకునే బాధ్యత అందరిపై ఉందని తెలియజేశారు ఈ కార్యక్రమానికి డబ్ల్యూ జె ఐ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆర్ ,బాలరాజు ,ప్రధాన కార్యదర్శి కే ,నాగేష్ సహయ కార్యదర్శులు ఆర్ ,మురళిమోహన్ కే ,దామోదర్, ఎం ,గోపాల్ జె ,వినోద్ తదితరులు పాల్గొన్నారు...

## కరెంట్ షాక్ తో ట్రాన్స్ఫార్మర్స్ బాగు చేసే యువకుడు మృతి

### పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



ప్రజా గొంతుక దినపత్రిక వనపర్తి జిల్లా......

వనపర్తి పట్టణం 16 వార్డు కు చెందిన ఖలీల్ వనపర్తి పట్టణ శివారు లోని విద్యుత్ ఉపకేంద్రాల్లో ట్రాన్స్ఫార్మర్లు మరమ్మతులు చేసే విభాగంలో గత కొంతకాలంగా పనిచేస్తున్నాడు ఈ క్రమంలో ఆదివారం సెలవు దినం కావడంతో లైన్మెన్ అనిల్ వనపర్తి మండలం పెద్దగూడెం గ్రామంలో ఒక రైతు ట్రాన్స్ఫార్మర్ పనిచేయడం లేదని బాగు చేయాలని ఖలీల్ ను తీసుకువెళ్లాడు.

ట్రాన్స్ఫార్మర్స్ బాగు చేయడానికి వెళ్లిన ఖలీల్ కరెంట్ షాక్కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు విషయం తెలుసుకున్న వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి మృతదేహం జిల్లా ఆస్పత్రికి చేరుకున్నదని తెలుసుకొని వెంటనే జిల్లా ఆస్పత్రికి చేరుకొని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రమాదానికి జరిగిన కారణాలు అడిగి తెలుసుకున్నారు ఖలీల్ కుటుంబానికి విద్యుత్ శాఖ తరపున అందజేయాల్సిన సహాయ సహకరాలు పూర్తిస్థాయిలో అందించాలని అధికారులకు సూచించారు

మృతుడి కుటుంబానికి తను ఎల్లవేళల అండగా ఉంటారని ఎమ్మెల్యే భరోసా కల్పించారు ఈ కార్యక్రమంలో వనపర్తి పట్టణ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాల అకాడమీక్ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

### మాజీ ఏమ్మెల్సీ రాములు నాయక్ ను మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేత రాష్ట్ర అధ్యక్షులు సురేందర్

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల అకాడమీ ఇన్స్ ట్రాక్టర్ ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని రాష్ట్ర అధ్యక్షులు సురేందర్,రవి,తిరుపతి,రాజు ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ ను వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి రాష్ట్ర వ్యాప్తంగా పని చేస్తున్న ఆశ్రమ పాఠశాల అకాడమీ ఇన్స్ ట్రాక్టర్ ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం గుర్తించి, మమ్మల్ని సిఆర్టిలుగా నియమించాలని వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా రాములు నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్లేన్ ఏరియాలో పని చేస్తున్న ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో గత 8 సంవత్సరాలనుండి పనిచేస్తున్న 339 మంది అకాడమిక్ ఇన్స్ ట్రక్టర్ ఉపాధ్యాయులను సిఆర్టిలుగా గుర్తించేల,వారికీ సిఆర్టితో కూడిన వేతనం అందిస్తూ, వారిని సిఆర్టిలుగా గుర్తించేలా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి తెలియ చేస్తానని అన్నారు. అదేవిధంగా ఆశ్రమ పాఠశాల అకాడమీ ఇన్స్ ట్రాక్టర్ ఉపాధ్యాయుల ఫైల్ ను కమిషనరుకు ప్రపోజల్ చేపిస్తూ, ఫైనాన్స్ డిపార్ట్మెంట్ అధికారులకు వివరిస్తానని అన్నారు.ముఖ్యంగా వేతనాల పెంపుదల విషయంలో మీకు తగిన న్యాయం జరిగేలా ప్రభుత్వం దృష్టికి తీసుకోని వెళ్తానని భరోసా ఇచ్చారు.ఈ విషయం కొరకు వారం రోజుల తర్వాత మీ సంఘం నుంచి ముఖ్యమైన వ్యక్తులు రావాలని సూచించారు. ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అకాడమీక్ ఉపాధ్యాయులను సిఆర్టిలుగా గుర్తించి వెంటనే జిఓ నంబర్ 1327 ను పరిశీలించి దర్డ్ పార్టీ వ్యవస్థను రద్దు చేసి ఎలాంటి పీఫ్, ఇఎఫ్, జిఎస్టి కటింగ్ లేకుండా వేతనం అందించడంలో కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ ఉపాధ్యాయులు సునీత,సరిత, రజిత ఉన్నారు.

## మైలారం హనుమాన్ దేవాలయానికి మారుతీ కిరణ్ లక్ష రూపాయల విరాళం

ప్రజా గొంతుక, పరిగి డివిజన్ ప్రతినిధి: (విజయ్ కుమార్)





పరిగి నియోజకవర్గ,దోమ మండల పరిధిలోని మైలారం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న హనుమాన్ దేవాలయానికి, బిజెపి పరిగి నియోజకవర్గం ఇంచార్జ్ మారుతి కిరణ్ లక్ష రూపాయల విరాళం అందజేయడం జరిగింది,

ఈ సందర్భంగా ఆదివారం దేవాలయాన్ని సందర్శించి, కమిటీ సభ్యులతో ఆలయం నిర్మాణ పనుల గురించి చర్చించడం జరిగింది. అనంతరం ఆలయ నిర్మాణానికి తన వంతుగా లక్ష రూపాయల విరాళాన్ని అందజేయడం జరిగింది,

ఈ సందర్భంగా మారుతి కిరణ్ మాట్లాడుతూ, ప్రతి గ్రామంలో ఆలయాల పునర్నిర్మాణం, హైందవ ధర్మ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు పాట పాడాలని, అందుకు నా పక్షాన మరియు భారతీయ జనతా పార్టీ పక్షాన పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు ఉంటాయని అన్నారు, పరిగి నియోజకవర్గ పరిధిలోని అనేక గ్రామాల్లో ఆలయాల పునర్నిర్మాణం కోసం ఆర్థికంగా తనవంతు సహాయం చేస్తున్నానని, అదేవిధంగా హైందవ ధర్మ పరిరక్షకుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాలను అందిస్తున్నానని అన్నారు. ఎన్నికలతో సంబంధం లేకుండా హిందూ ధర్మ కార్యక్రమాలను చేస్తున్నానని అన్నారు. అనంతరం వారి సేవలను అభినందిస్తూ, ఆలయ కమిటీ సభ్యులు మారుతి కిరణ్ గారిని సన్మానించడం జరిగింది,

ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మరియు మోత్కూర్ సర్పంచ్ కేశవులు, టెలికాం అడ్వైసరి కమిటీ సభ్యులు హరికృష్ణ, బీజేపీ జిల్లా నాయకులు ఆంజనేయులు, ఆలయ కమిటీ సభ్యులు బోయిని గోవర్ధన్, మొగులయ్య, ఉప సర్పంచ్ నర్సింలు, బీరప్ప, వెంకటేష్, రాంచందర్, దాసు, బాలరాజ్, గ్రామ పెద్దలు, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎలాంటి వత్తిడి లేకుండా (పది) పరీక్షలు రాయండి

### విద్యార్థి దశకు ఎంతో కీలకమైన పరీక్ష పదవ తరగతి
### పట్టుదలతో పరీక్ష రాసి విజయం సాధించాలని విద్యార్థులకు శుభాకాంక్షలు
### గిరిజన ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలచందర్

**కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల):**



వికారాబాద్ జిల్లా కుల్కచర్ల ఉమ్మడి మండల పరిధిలో ని కొత్తపల్లి ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.బాలచందర్ నేడు పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలు జరుగుతున్నాయని అభినందనలు తెలుపుతూ ఒక ప్రకటన విడుదల చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ 10వ,తరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలుపారు. సంవత్సర కాలం పాటు ఎంతో కృషి,పట్టుదలతో 10వ,తరగతి పరీక్షలకు సన్నద్ధమయ్యారని అన్నారు.విద్యార్థి దశకు ఎంతో కీలకమైన పది పరీక్షకు హాజరవుతున్న విద్యార్థులకు హృదయపూర్వక శుభాకాంక్షలు అని ఆశీర్వదించారు.ఎలాంటి వత్తిడి,ఆందోళనకు గురి కాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సూచించారు.పరీక్ష రాసేనందుకు పరీక్ష కేంద్రానికి 1గంట ముందుగానే చేరుకోవాలని అన్నారు.పరీక్ష కేంద్రాల్లోకి సెల్ ఫోన్లు వంటి ఎలక్ట్రానిక్ వస్తువులు, విద్యార్థులు ఎవరు కూడా తీసుకోని వెళ్ళారాదని పేర్కొన్నారు.మీరందరూ ఎలాంటి అక్రమాలకు,మాల్ ప్రాక్టీస్ కు పాల్పడకుండా నిశ్చింతగా పరీక్షలు రాసి మంచి గ్రేడింగ్ తో ఉత్తీర్ణత సాధించి మన పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు ప్రాఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## ఆత్మ రక్షణ కోసం కరాటే ఎంతో ఉపయోగం

### -ఎస్సై కేశవ్

ప్రజా గొంతుక ప్రతినిధి/ దుమ్ముగూడెం:



కరాటే మార్షల్ ఆర్ట్స్ లో శిక్షణ ఆత్మ రక్షణ కోసం ఎంతగానో ఉపయోగపడుతుందని విద్యార్థినిలకు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఒత్తిడిని అధిగమించేందుకు మార్షల్ ఆర్ట్స్ ఎంతో దోహదం చేస్తుందని దుమ్ముగూడెం పోలీస్ ఎస్ఐ కేశవ్, జడ్పిటిసి తెల్లం సీతమ్మ అన్నారు. ఆదివారం ములకపాడు ప్రభుత్వ ఆసుపత్రి క్రీడా మైదానంలో నిర్వహించిన కరాటే ట్రైనింగ్ ముగింపు కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. మూడు నెలల పాటు కరాటే మార్షల్ ఆర్ట్స్ లో శిక్షణ పొందిన కస్తూరిబాయి ఆశ్రమ పాఠశాల విద్యార్థినిలు నిర్వహించిన ప్రదర్శనలో చేసిన సాహస విన్యాసాలు పలువురిని ఆకట్టుకున్నాయి. అదేవిధంగా వీరికి శిక్షణ ఇచ్చిన బన్నీ మాస్టర్ ని పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో కరాటే కోచ్ లు శేఖర్ మాస్టర్,శ్రీధర్ మాస్టర్, పి ఈ టి మేడం అన్నపూర్ణ,కోచ్ లు ముద్దరాజు,వీరభద్రమ్,కోటేశ్వర రావు,నాగార్జున,వెంకన్న బాబు, బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి ఎండి. జానీ పాషా,మాజీ సర్పంచ్లు సరియం.సీతారాం, వర్సా.చిన్నారావు,ఆదినారాయణ,సర్వర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## ఎలాంటి వత్తిడి లేకుండా పరీక్షలు రాయండి చిక్కిరి శ్రీకాంత్

**విద్యార్థి దశకు ఎంతో కీలకమైన పరీక్ష పదవ తరగతి**
**పట్టుదలతో పరీక్ష రాసి విజయం సాధించాలని విద్యార్థులకు శుభాకాంక్షలు**
**తెలంగాణ అసైన్ భూమి సమితి రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు చిక్కిరి శ్రీకాంత్**

ప్రజాగొంతుక// ప్రతినిధి// మహేశ్వరం// మార్చ్ 17



రంగారెడ్డి జిల్లాలో

నేడు పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలు జరుగుతున్నాయని అభినందనలు తెలుపుతూ ఒక ప్రకటన విడుదల చేశారు.ఈ సందర్భంగా చిక్కిరి శ్రీకాంత్ మాట్లాడుతూ 10వ,తరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలుపారు. సంవత్సర కాలం పాటు ఎంతో కృషి,పట్టుదలతో 10వ,తరగతి పరీక్షలకు సన్నద్ధమయ్యారని అన్నారు.విద్యార్థి దశకు ఎంతో కీలకమైన పది పరీక్షకు హాజరవుతున్న విద్యార్థులకు హృదయపూర్వక శుభాకాంక్షలు అని ఆశీర్వదించారు.ఎలాంటి వత్తిడి,ఆందోళనకు గురి కాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సూచించారు.పరీక్ష రాసేనందుకు పరీక్ష కేంద్రానికి 1గంట ముందుగానే చేరుకోవాలని అన్నారు.పరీక్ష కేంద్రాల్లోకి సెల్ ఫోన్లు వంటి ఎలక్ట్రానిక్ వస్తువులు, విద్యార్థులు ఎవరు కూడా తీసుకోని వెళ్ళారాదని పేర్కొన్నారు.మీరందరూ ఎలాంటి అక్రమాలకు,మాల్ ప్రాక్టీస్ కు పాల్పడకుండా నిశ్చింతగా పరీక్షలు రాసి మంచి గ్రేడింగ్ తో ఉత్తీర్ణత సాధించి మన పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు ప్రాఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారులి.

# బిఆర్ఎస్ పార్టీకి మరో షాక్ చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి రాజీనామా

## చేవెళ్ల కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా రంజిత్ రెడ్డినీ ప్రకటించే అవకాశం

ప్రజాగొంతుక//ప్రతినిధి//మహేశ్వరం//మార్చ్17 (చిక్కిరి శ్రీకాంత్)



చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి ఆ పార్టీకి రాజీనామా చేశారు ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించిన బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు ధన్యవాదాలు తెలిపారు

బిఆర్ఎస్ కు రాజీనామా చేసిన ఎంపీ రంజిత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది ఆయనకు హస్తం పార్టీ చేవెళ్ల లోక్సభ సీటును కేటాయించనున్నట్లు తెలుస్తుంది తొలుత పట్నం సునీత రెడ్డికి ఈ సీటు ఇవ్వనున్నట్లు ప్రచారం జరిగింది ఇప్పుడు రంజిత్ రెడ్డి చేరడంతో పట్నం సునీతరెడ్డిని మల్కాజ్ గిరి నుంచి ఎంపీగా పోటీచేయాలని అధిష్టానం సూచించినట్లు సమాచారం

# పాదెం వీరయ్య కు రాష్టస్థాయిలో గుర్తింపు ఇవ్వడం శుభ పరిణామం

## -డాక్టర్. గడ్డం ఆదాము

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:



భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్యకు రాష్ట్ర అటవీశాఖ కార్పొరేషన్ చైర్మన్ గా నియమించడం శుభ పరిణామం అని దుమ్ముగూడెం మండలం ఎం కాశీనగరం వాసి, ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి జేఏసీ నాయకులు డాక్టర్ గడ్డం ఆదాము అన్నారు. ఈ సందర్భంగా పొదెం వీరయ్యను మర్యాదపూర్వకంగా కలిసి, ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గడ్డం ఆదాము మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పట్ల ఎనలేని గౌరవం, సౌమ్యుడు, పేద ప్రజల పెన్నిధి, మంచి క్రమశిక్షణ కలిగిన నాయకుడు, మంచి మనసున్న నాయకులు, నిజాయితీకి మారుపేరైన పొదెం వీరయ్య కు రాష్ట్రస్థాయిలో గుర్తించి సముచిత స్థానం కల్పించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# భువనగిరి పార్లమెంట్ ఎంపి స్థానాన్ని కొమ్మూరి ప్రతాప రెడ్డి కే కేటాయించాలి

## -కాంగ్రెస్ పార్టీ జనగామ మండల ఇ.సి మెంబర్ అంబాల సంపత్

ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:

వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,డీసిసి అధ్యక్షుడు,మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి కే భువనగిరి పార్లమెంట్ స్థానాన్ని కేటాయించాలని అధిష్టానాన్ని కోరుతున్నట్లు కాంగ్రెస్ పార్టీ జనగామ మండల ఇ.సి మెంబర్ అంబాల సంపత్ అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనగామ నియోజక వర్గంలో గతంలో కొమ్మూరి ప్రతాప్ రెడ్డి చేసిన అభివృద్ధి తప్ప కొత్తగా జరిగిందేమి లేదని,కొమ్మూరి హయాంలో తన స్వంత ఖర్చుతో రిజర్వాయర్ ఏర్పాటు కోసం ప్లానింగ్ చేయించారని,నర్మెట్ట విద్యార్థుల కోసం పాఠశాల భవనాన్ని నిర్మించడం కోసం స్థలాన్ని దానం చేసిన గొప్ప వ్యక్తి కొమ్మూరి అని,స్థానికుడు అయిన కొమ్మూరి ప్రతాప్ రెడ్డి కి ఎంపీ టికెట్ ఇవ్వాలని అధిష్టానాన్ని కోరుతున్నట్లు తెలిపారు.స్థానికుడికే స్థానిక సమస్యలపై అవగాహన ఉంటుందని,తద్వార ప్రాంతం అభివృద్ధి జరుగుతుందని అన్నారు.ఎమ్మెల్యే ఎన్నికల్లో పల్లా రాజేశ్వర్ రెడ్డి దొంగ ఓట్లు వేయించుకొని,డబ్బు పంపిణీ చేసి గెలిచారే తప్ప ఇంకేం లేదని,నైతిక విజయం కొమ్మూరి ప్రతాప్ రెడ్డి దే అన్నారు.కొమ్మూరి ప్రతాపరెడ్డి కి ఎంపీ టికెట్ ఇస్తే కార్యకర్తలు అందరం కలిసికట్టుగా పనిచేసి భారీ మెజార్టీ తో గెలిపించుకుంటామని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీల పథకాలను ప్రజల్లోకి ముందుకు తీసుకెళ్ళేందుకు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఎంతగానో కృషి చేస్తున్నారని,ప్రతి ఒక్కరికి పథకాలు అందేలా అధికారులను కార్యకర్తలను సమన్వయం చేస్తూ ప్రజలకు వివరిస్తున్నారన్నారు.గెలిచినా ఓడిన నిత్యం ప్రజల మధ్య ఉండే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ని ఎంపీగా గెలిపించుకొని మన నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకుంటామని తెలిపారు.



# వాహనాలను తనిఖీ చేస్తున్న ఏ ఎస్ఐ రత్నాకర్



ప్రజా గొంతుక ఓదెల :

పొత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గల గుంపుల చెక్ పోస్ట్ దగ్గర ఆదివారం వాహనాలను తనిఖీ చేసిన పొత్కపల్లిపోలీస్ స్టేషన్ ఏఎస్ఐ రత్నాకర్ సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ప్రతి వాహనాన్ని తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఏఎస్ఐ రత్నాకర్ మాట్లాడుతూ,, సార్వత్రిక ఎన్నికల సందర్భంగా జిల్లా సరిహద్దు అయిన గుంపుల గ్రామంలో చెక్పోస్ట్ ఏర్పాటు చేసి ప్రతి వాహనాన్ని తనిఖీ చేయడం జరుగుతుందని ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో మద్యం గానీ డబ్బులు గానీ బంగారం గానీ వాహనాల తీసుకొచ్చినట్టయితే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలన చేసి ప్రతి దాన్ని సీసీ కెమెరాలతో మానిటరింగ్ చేస్తున్నామని ప్రతి అంశాన్ని రికార్డ్ చేయడం జరుగుతుందని అన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ ఎంపీని గెలిపించుకుని తగిన గుణపాఠం చెబుతాం

## మహేశ్వరం మండల కేంద్రంలో రంజిత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు

ప్రజాగొంతుక//ప్రతినిధి//మహేశ్వరం//మార్చ్ 17 (చిక్కిరి శ్రీకాంత్)

నమ్మించి మోసం చేసి కాంగ్రెస్ పార్టీలో చేరిన దొంగ రంజిత్ రెడ్డి నీకు రాజకీయ భిక్ష పెట్టిన బీఆర్ఎస్ పార్టీని కేసీఆర్ ని వీడడానికి నీకు మనసెల వచ్చింది నువ్వు పార్టీ మారడానికి సరైన సమయంకాదు...

పార్టీ కష్టకాలంలో ఉన్నపుడు కేసీఆర్ కి అండగా ఉండాల్సింది పోయి స్వార్ధ రాజకీయాల కోసం కాలదన్ని పోయ్యావు...

బీఆర్ఎస్ పార్టీలో అందరికన్నా ముందే కేసిఆర్ ముందు వంగివంగి దండాలు పెట్టి నీకోసం చేవెళ్ల ఎంపీ టికెట్ కన్ఫర్మ్ చేయించుకున్నావు...

నువ్వు అధికారంలో ఉన్నన్ని రోజులు నీ వ్యాపారాలకే టైమ్ సరిపోయేది,ప్రజల గురించి ఆలోచించే సమయం నీకు లేకపాయే...

**గవర్నమెంట్ వస్తే ఒకలాగా పోతే ఒకలాగా ఉండడం నిన్ను చూసి నేర్చుకోవాలి...**

బీఆర్ఎస్ పార్టీని వీడినంత మాత్రాన ఈ ప్రయాణం ఆగదు కొత్త నాయకులను తయారు చెయ్యడం కేసీఆర్ కి కొత్తకాదు...

నువ్వు పోతే పొయ్యావు కానీ కోడి గుడ్డుమీద ఈకలు పీకించగళ్ళ జాగ్రత్త...

ఏ గవర్నమెంటైన 5 లేదా 10 సంవత్సరాలు మాత్రమే ఉంటది తర్వాత గవర్నమెంటు మారాల్సిందే అప్పుడు మళ్ళీ పార్టీ మారతావ

**చెట్టుమీద కొంగా రంజిత్ రెడ్డి దొంగా...**

బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలుపించు కుంటాము తద్వారా నీకు సరైన గుణపాఠం చెప్తాము..



ఆగ్రహించిన బీఆర్ఎస్ కార్యకర్తలు మహేశ్వరం మండల కేంద్రంలో రంజిత్ రెడ్డి దిష్టి బొమ్మ దాహణం చెయ్యడం జరిగింది.

**కార్యక్రమంలో**

కో ఆప్షన్ సభ్యులు ఆదిల్ అలీ,మండల యూత్ అధ్యక్షుడు శ్రీనివాస్,మునగపాటి నవీన్,కాడమోని ప్రభాకర్, అశోక్, వీరబాబు, కృష్ణ,కర్రోళ్ల కార్తిక్, రాఘవేందర్,అల్లే శ్రీశైలం, గోపాల్ నాయక్,కళ్యాణ్ నాయక్,కటికల మహేందర్,రాజు,వద్ది శ్రీనివాస్,పెయ్యాల విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# నూతన దంపతులను ఆశీర్వదించిన నాగార్జున సాగర్ మోర్చా అసెంబ్లీకన్వీనర్ పాల్తి శంకర్ నాయక్



ప్రజా గొంతుక న్యూస్/ షేక్ షాకీర్/ నాగార్జున సాగర్ నియోజక వర్గం

నల్లగొండ జిల్లా పెద్దవూర మండలం బాసోని భాయి తండ లోని ధర్మజాగరణ సమితి తెలంగాణ రాష్ట్ర గోర్ బంజారా పరియోజన ప్రముక్ రమావత్ నరియా నాయక్ కుమారుడు రమవత్ రాజ్ కుమార్ %ద% సరిత యొక్క రిసెప్షన్ లో నూతన దంపతులను ఆశీర్వదించడం జరిగింది ఈ కార్యక్రమంలో పెద్దగట్టు సర్పంచ్ దేపావత్ నరేందర్ నాయక్ ,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షుడు డాక్టర్ సబవట్ పాండు నాయక్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు రమావత్ రవి నాయక్, కే కే తండా సర్పంచ్ బాణావత్ శంకర్ నాయక్, నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎస్టీ మోర్చా అసెంబ్లీ కన్వీనర్ పాల్తి శంకర్ నాయక్, మరియు ధర్మజాగరణ కార్యకర్తలు రమావత్ లచ్చిరాం నాయక్, రమవత్ మొత్య నాయక్ అయోధ్య రాముడు తదితరులు పాల్గొన్నారు

# పొదెం వీరయ్య కు పదవి పట్ల హర్షం

## -సంబరాలు చేసుకున్న కాంగ్రెస్ నాయకులు

ప్రజా గొంతుక ప్రతినిధి/ దుమ్ముగూడెం:

తెలంగాణ రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పొదెం వీరయ్యను నియమించడంతో దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వీరమాచినేని వినీల్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా లక్ష్మీనగరం ప్రధాన కూడలిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వినీల్ మాట్లాడుతూ పొదెం వీరయ్య ను గుర్తించి రాష్ట్రస్థాయిలో సముచిత స్థానం కల్పించిన ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకు, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. రాష్ట్రస్థాయిలో చైర్మన్ పదవి రావడం వల్ల దుమ్ముగూడెం మండల అభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాజీ రైతు బంధు సమితి అధ్యక్షులు బత్తుల శోభన్ బాబు,, మాజీ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సీనియర్ నాయకులు పూజారి సూర్య చందర్రావు, లక్ష్మీ నగరం ఎంపీటీసీ మద్ది వనజ, సుబ్బారావు పేట మాజీ సర్పంచ్ వర్షా చిన్నారావు నరసాపురం మాజీ సర్పంచ్ వర్ష



శివరామకృష్ణ, సీనియర్ నాయకులు మద్దిరామిరెడ్డి సీనియర్ నాయకులు వేమన రెడ్డి, సీనియర్ నాయకులు అప్పల రెడ్డి, సీనియర్ నాయకులు కొయ్యలమూడి కోటేశ్వరరావు నాయకులు సిద్ధి ప్రవీణ్ యూత్ నాయకులు దాట్ల వినోద్ యూత్ నాయకులు సందీప్ రెడ్డి నాయకులు గుమ్మడి శ్రీను, కురసం రామకృష్ణ,కురసంవేణు కార్యకర్తల పాల్గొన్నారు.

# యస్ యస్ సి పరీక్షలు వ్రాయబోయే విద్యార్థులకు శుభాకాంక్షలు

ప్రజా గొంతుక న్యూస్ షేక్ షాకిర్ /నాగార్జున సాగర్ నియోజక వర్గం నిడమనూరు




సంవత్సర కాలముగా, ఎంతో శ్రమపడి చదివి మార్చి 18 తేదీ సోమవారం అనగా ఈరోజు యస్ యస్ సి పరీక్షలు వ్రాయుచున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ,ఈ పరీక్షల్లో మంచి ఫలితాలతో ఉత్తీర్ణత సాధించి, ఎంతో శ్రమపడి మిమ్మల్ని చదివిస్తున్న,మీ తల్లిదండ్రులకు,మరియు మీకు విద్యనందించిన ఉపాధ్యాయులకు, మంచి పేరు తీసుకురావాలని కోరుకుంటున్నాము సీనియర్,డాక్యుమెంట్ రైటర్ వైద్యం నర్సయ్య నిడమనూరు

# మైసమ్మ తల్లి పండుగ మహోత్సవంలో పాల్గొన్న నల్లగొండ జిల్లా ఎమ్మెల్సి

ప్రజా గొంతుక న్యూస్ /షేక్ షాకిర్ /నాగార్జున సాగర్ నియోజక వర్గం/త్రిపురారం



నల్లగొండ జిల్లా:త్రిపురారం మండలం,అన్నారం గ్రామంలో

బిఆర్ఎస్ పార్టీ మహిళా మండల ప్రధాన కార్యదర్శివనజా యొక్కనివాసంలో

మైసమ్మ తల్లి మహోత్సవంలో పాల్గొన్ననల్లగొండ జిల్లా శాసనమండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి ఎమ్మెల్సీ తో పాటుపెద్దవూర ఎంపీపీ చెన్ను అనురాధ సుందర్ రెడ్డి, మరియు అన్నారం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# జనగామ మండల కాంగ్రెస్ పార్టీ కమిటీ ఎన్నిక

ప్రజా గొంతుక/జనగామ:

జనగామ డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి జనగామ కాంగ్రెస్ పార్టీ మండల కమిటీని ప్రకటించారు.మండల అధ్యక్షులుగా లింగాల నర్సిరెడ్డి,ప్రధాన కార్యదర్శి గా గాజే అనిల్ ముదిరాజ్,ఉపాధ్యక్షులు గా బన్సీ నాయక్,సంకటి యాదగిరి,మెరుగు రాజేందర్,కొమ్ము బాలనర్సయ్య,కార్యదర్శి గా తోట్టే నరేందర్,సహాయ కార్యదర్శి రెడ్డబోయిన రవీందర్,జినుకాల రాజు,ట్రెజరర్ కాల్నే ఉప్పలయ్య, మరియు తదితరులను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతం దిశగా పనిచేయాలని,6గ్యారంటీ లను అర్హులైన వారికీ అందించాలని,అందరూ కలసి సమిష్టిగా పని చెయ్యాలని దిశ,నిర్దేశం చెయ్యడం జరిగింది.ఈ కార్యక్రమం సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శిసుంకరి శ్రీనివాస్ రెడ్డి,సర్వల నర్సింగరావు,ధర్మ గోవర్ధన్ రెడ్డి,జిల్లా యూత్ అధ్యక్షులు బనుక శివరాజ్,ఎంపీటీసీ మెరుగు బాలరాజు,దూడల సిద్ధయ్య,గొలుసుల దుర్గేష్, మహేందర్ రెడ్డి,బనుక ప్రభాకర్,

గువ్వ సత్యనారాయణ,లింగాల వెంకట్ రాం రెడ్డి,ప్రకాష్ అరవింద్,బాలకృష్ణ,రాకేష్ రెడ్డి,మరియు తదితరులు పాల్గొన్నారు.



JANGAON DISTRICT CONGRESS COMMITTEE

Kommuri Pratap Reddy, M.A., LL.B., (OU)
Ex-M.L.A
DCC PRESIDENT

Date: 16/03/2024

The following persons are here by declared as JANGAON Mandal Congress Committee Jangaon District. With immediate effect.

| SL.NO. | DESIGNATION | NAME |
| --- | --- | --- |
| 1 | PRESIDENT | LINGALA NARSI REDDY |
| 2 | VICE-PRESIDENT | BANOTHU BHANSI NAIK |
| 3 | VICE-PRESIDENT | SANKITI YADAGIRI |
| 4 | VICE-PRESIDENT | MERUGU RAJENDER |
| 5 | VICE-PRESIDENT | KOMMU BALA MAISAIAH |
| 6 | GENERAL SECRETARY | GAJE ANIL |
| 7 | SECRETARY | THOTTE NARENDER |
| 8 | SECRETARY | THANDRA RAMULU |
| 9 | SECRETARY | KASARLA NAGAIAH |
| 10 | SECRETARY | RAMAVATH TULASIRAM |

## వాల్మీకి బోయ ఫెడరేషన్ ఏర్పాటు చేయాలని చేయాలి



-చిన్నారెడ్డి కి వినతిపత్రం

**వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో పునరుద్ధరించాలి**

**రాష్ట్ర నామినేట్ చైర్మన్ లను బోయలకు కూడా ఇవ్వాలి**

ప్రజా గొంతుక దినపత్రిక వనపర్తి జిల్లా......

తెలంగాణ రాష్ట్రంలో ఐదు లక్షల పైచిలుకు బోయలున్నారు వాల్మీకి బోయలు వెనుకబడి ఉన్నారు రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్ సమావేశాల్లో రాష్ట్రానికి సంబంధించిన 16 కార్పొరేషన్ ఫెడరేషన్ ప్రకటించింది దాంట్లో వాల్మీకి బోయల పేరు లేదు అని ఆవేదన వ్యక్తం చేస్తున్నాం గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి ఉన్నప్పుడు 2009 సంవత్సరంలో వాల్మీకి ఫెడరేషన్ ఏర్పాటు చేసినారు ఈ ఫెడరేషన్ అదేవిధంగా కొనసాగుతుందనుకున్నాం తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాత ఫెడరేషన్ ఎత్తేశారు మొన్న తీసుకున్న క్యాబినెట్ నిర్ణయంలో వాల్మీకి ఫెడరేషన్ లేకపోవడం చాలా బాధ కలిగించిందివాల్మీకి బోయలను గత ప్రభుత్వంలో కెసిఆర్ మాకు ఎస్టీ హోదా కచ్చితంగా కల్పిస్తామని మమ్ములను నట్టేట ముంచినారు అంతేకాక తీవ్ర ద్రోహం కూడా చేసినారు వెంటనే కార్పొరేషన్ ఫెడరేషన్ ఏర్పాటు చేసి వాల్మీకి బోయిలను ఎస్టీ జాబితాలో చేర్చాలని రాష్ట్ర ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ డాక్టర్ చిన్నారెడ్డి కి కలిసి వినతిపత్రం అందజేశారు ఆయన సానుకూలంగా స్పందించి వాల్మీకి ఫెడరేషన్ గురించి మరి వాల్మీకుల ఎస్టీ జాబితా ఏదైతే ఉందో ఈ విషయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడతాను హామీ ఇచ్చారు ఈ సందర్భంగా రాష్ట్ర వాల్మీకి బోయ సంఘం ఐక్య కార్యాచరణ కమిటీ సభ్యులు ఉమ్మల్ల రాములు తెలంగాణ వాల్మీకి సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ మండ్ల దేవన్న నాయుడు ఐక్యకరచరణ కమిటీ సభ్యులు రఘుపతి నాయుడు గొంది నాగార్జున నరసింహనాయుడు. చిన్న అంజి సురేష్ శివయ్య నాయుడు. వెంకటేష్. రామచంద్రయ్య యశ్వంత్ వాల్మీకి నాయకులు తదితరులు పాల్గొన్నారు

## హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు





**ప్రీమియర్ లీగ్ సీజన్ 7 విన్నర్ల విజేతలకు మనీ ప్రైస్ ఇవ్వడం జరిగింది**

**పేదవాళ్లను గుర్తించి వికలాంగురాలు అయిన జెత్యారం యాదమ్మకి 50 కిలోల బియ్యం ఆర్థిక సహాయంగా అందజేయడం జరిగింది**

ప్రజాగొంతుక//ప్రతినిధి// మహేశ్వరం//మార్చ్ 17 చిక్కిరి శ్రీకాంత్

రంగారెడ్డి జిల్లా జెత్యారం గ్రామంలో జెత్యారం ప్రీమియర్ లీగ్ సీజన్ సెవెన్ విన్నర్ లో గెలిచిన సందర్భంగా హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ వాళ్లు మనీ ప్రైస్ అందజేయడం జరిగింది గ్రామంలో పేదవాలను గుర్తించి వికలాంగురాలు అయిన యాదమ్మ కుటుంబానికి 50 కిలోల బియ్యం 1000 రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది అలాగే యూత్ సభ్యులు మాట్లాడుతూ ముందు ముందు ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో చేస్తామని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమం హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్ అధ్యక్షులు జంగని శ్రీను, తోపాటు ఫౌండేషన్ సభ్యులుగ్రామ యువకులు పాల్గొనడం జరిగింది

## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం



**-మానవత దృక్పథం చాటుకుంటున్న కోడూరు శివకుమార్ గౌడ్**

ప్రజా గొంతుక/ బచ్చన్నపేట మండలం

నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయం అందిస్తూ కోడూరు శివకుమార్ గౌడ్ మానవత దృక్పథం చాటుకుంటున్నారు. జనగామ జిల్లా ,బచ్చన్నపేట మండలం, కొన్నే గ్రామంలో మల్ల సాయిలు అనారోగ్యంతో మరణించినారు విషయం తెలుసుకున్న కోడూరు శివకుమార్ గౌడ్ వారి కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యాన్ని నింపి, అంత్యక్రియలకు గాను 5000 ఐదు వేల రూపాయలు ఆర్థిక సాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కురుమ కుల సంఘం పెద్దలు కర్రి చంద్రయ్య, ఎంటే శ్రీనివాస్ చీర సత్తయ్య, మల్లనాగులు ,చీర కొమురయ్య, మల్గా ఐలయ్య, మలగ కొమురయ్య, చీర మహేందర్ ,తేలు కిష్టయ్య ం పాల్గొన్నారు.

## 100 రోజుల కాంగ్రెస్ పార్టీ పాలనలో

# పారదర్శకమైన మార్పులు తెచ్చాం

**శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్**

**పరిగి ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి**

ప్రజా గొంతుక, పరిగి డివిజన్ ప్రతినిధి: (విజయ్ కుమార్)



ఆదివారం నాడు పరిగి లో ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి నివాసంలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో, శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్,మాట్లాడుతు గత ప్రభుత్వం ఇప్పటి ప్రభుత్వం పాలనలో స్పష్టమైన మార్పు కనిపిస్తుంది అని వికారాబాద్ జిల్లా కి సాగునీరు అందించడానికి ప్రభుత్వము తరపున కృషి చేస్తానని తెలిపారు జర్నలిస్ట్ ల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు

ఎమ్మెల్యే, టి రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ,100 రోజుల్లో పరిగి నియోజకవర్గం లో 4770 కోట్ల నిధులు మంజూరు చేయించి అభివృద్ధి వైపు సాగుతున్నాయని తెలిపారు,

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 100 రోజుల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎన్నో అభివృద్ధి పథకాలు తెచ్చామని తెలిపారు,

కాంగ్రెస్ పార్టీ ఎన్నికలో ఇచినటువంటి 6 గ్యారెంటీ లలో 80% హామీలు నిరవెర్చం అని తెలిపారు.రాబోయే రోజుల్లో మరింత అభివృది చేస్తమని తెలిపారు.సుమారు 4770 కోట్ల నిధులు పరిగి నియోజకవర్గానికి మంజూరు అయి అతి త్వరలో పనులు ప్రారంభం కాబోతున్నాయి అని తెలిపారు. వారితో పాటు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ యువ నాయకుడి జన్మదిన వేడుకలు





**పాల్గొన్న డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి, బచ్చన్నపేట మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి,**

ప్రజా గొంతుక/ బచ్చన్నపేట మండలం

జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో డిసిసి కార్యాలయంలో బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు ఎద్దు హరీష్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. కేక్ కట్ చేపించి, శాలువలతో సత్కరించి ,స్వీట్లు తినిపించారు. ఈ సందర్భంగా అల్వాల ఎల్లయ్య, జనగామ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బానుక శివరాజ్ యాదవ్, కిసాన్ సెల్ జిల్లా కో ఆర్డినేటర్ జంగిటి నరేష్ ,జనగామ జిల్లా సోషల్ మీడియా కో ఆర్డినేటర్ మారబోయిన ప్రకాష్ యాదవ్, ఈదులకంటి వెంకటరెడ్డి, గంగారబోయిన మహేందర్, వల్లాల సత్యం కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# జనగామ బిఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్

## నాగపురి కిరణ్ గౌడ్ బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా

ప్రజా గొంతుక/ బచ్చన్నపేట /జనగామ



బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్టుగా నాగపురి కిరణ్ గౌడ్ పత్రికా ప్రకటన రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా వారి రాజీనామా పత్రంలో ఈ విధంగా ఉంది. బీఆర్ఎస్ చీఫ్ కె. చంద్రశేఖర్ రావు మీ యొక్క ఆహ్వానం మేరకు ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా ఉన్న నేను 2014లో బీఆర్ఎస్ పార్టీలో చేరాను. దశాబ్ద కాలంగా పార్టీకి ఎంతో సేవ చేసినప్పటికీ ఎటువంటి ప్రాధాన్యత ఇవ్వకుండా నిర్లక్ష్యం ప్రదర్శించారు. జనగామ నియోజకవర్గ బీసీ బిడ్డనైన నన్ను ఎదగకుండా పార్టీ పెద్దలు కొందరు అణగదొక్కుతుంటే, అవమానిస్తుంటే అధినేతగా కనీస మద్దతు ఇవ్వలేదు. పెద్దదిక్కును కోల్పోయిన, అకాల వర్షాలకు ఇండ్లు కూలిపోయిన వందల కుటుంబాలకు వ్యక్తిగతంగా ఆర్థిక సాయం చేసాను. ప్రమాదాలు, అనారోగ్యాలకు గురైన వేల మందిని ఆసుపత్రుల్లో చేర్పించి వైద్య సహాయం అందించాను. సేవా కార్యక్రమాలతో నియోజకవర్గ ప్రజల్లో ఎంతో ఆదరాభిమానాలు పొందిన నాకు కాకుండా స్థానికేతరుడికి అవకాశం కల్పించారు. రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి మీ బీసీ వ్యతిరేక నియంతృత్వ ధోరణినీ నిరసిస్తూ ప్రజలు మిమ్మల్ని ఓడించారు. ఇప్పటికీ ప్రజా తీర్పును గౌరవించకుండా ప్రజలచే ఎన్నుకోబడిన ప్రభుత్వాన్ని కూలుస్తామంటున్న మీ అప్రజాస్వామిక వైఖరిని నిరసిస్తూ పార్టీకి, ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నాను అని తెలియజేశారు.ఇన్నాళ్లు నా సేవా కార్యక్రమాలకు వెన్నుదన్నుగా నిలిచిన నాగపురి అభిమానులు, నియోజకవర్గ ప్రజలకు ధన్యవాదాలు త్వరలో నా రాజకీయ భవిష్యత్తుపై నిర్ణయం వెల్లడిస్తాను అని తెలియజేశారు.

## రేవంత్ రెడ్డికి పాలాభిషేకం.రాయల నాగేశ్వరరావు, చైర్మన్ గా నియమితులైన సందర్భంగా ఘనంగా సంబరాలు

### పాలేరు నియోజకవర్గ వ్యాప్తంగా వాడవాడనా సంబరాలు...



నేలకొండపల్లి మార్చి 17 ప్రజా వేదిక బ్యూరో

ఖమ్మం టీపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన సందర్భంగా నేలకొండపల్లి పట్టణంలోని శ్రీ పోట్టి శ్రీరాములు సెంటర్ నందు సేవాదళ్ కన్వీనర్ బచ్చలికూరి నాగరాజు, ఆద్వర్యంలో ఘనంగా సంబరాలు నిర్వహించారు.. బాణసంచా కాల్చి, కేక్ కట్ చేసి స్వీట్ పంపిణీ.. చేశారు..ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు పలువురు మాట్లాడారు..

ఈ సందర్భంగా బచ్చులకు నాగరాజు మాట్లాడుతూ రాయల నాగేశ్వరావు,కు 10 సంవత్సరాల ఫలితంగా దక్కిన ఈ పదవి ఎన్నో సంవత్సరాలుగా పార్టీ కోసం 10 సంవత్సరాలు గా అధికారంలో లేకున్నా. పార్టీ బలోపేతం కోసం ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ పార్టీ నాయకులకు కార్యకర్తలకు అండగా నిలుస్తూ ఎన్నో కార్యక్రమాలు చేసినటువంటి నాగేశ్వరావు గారికి ఇలాంటి పదవి ఇవ్వటం చాలా సంతోషదాయమని అన్నారు..

.ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ,యంపిటిసి రేవూరి వాసవి,బీ.బ్లాక్ అధ్యక్షులు జెర్రిపోతుల సత్యనారాయణ, ఓబిసి సెల్ ఉపాధ్యక్షులు బోయిన వేణు, మండలం కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు భూక్యా చిన్న నాయక్,వంగవీటి నాగేశ్వరరావు,మామిడి వెంకన్న,సోమనబోయిన వెంకన్న,ఈవూరి శ్రీనివాసరెడ్డి,సీద్దెల గురునాథం, నాగిరెడ్డి,వెన్నెపూసల సీతారాములు, కడియాల నరేష్,మైసా శంకర్, యడవల్లి హుస్సేన్,వడ్డే జగన్, సూరేపల్లి రవి,మక్తాల రామక్రిష్ణ,ఉన్నం వెంకటేశ్వర్లు,గండు జానయ్య,భూక్యా రవి,ధనకోండ రామక్రిష్ణ,మాగం సైదులు,కోమ్మినేని భాస్కర్,చిలకల భూషయ్య,చిలకల సీతారామమ్మ,ముక్కంటి,సుభాన్,కైలాసపు వెంకటేశ్వర్లు, షేక్.యాకుబ్,మధార్,గోళ్ళ శ్రీను,గండు సైదులు,కనమర్లపూడి రాము,తీగ రమణయ్య, బ్రహ్మం, బెల్లం వాసు, ఏలూరి సురేష్, నేలకొండపల్లి మండల యువజన కాంగ్రెస్ నాయకులు యడవల్లి నాగరాజు, పగిడికత్తుల సుదర్శన్, ముత్తయ్య,గుండు మహేష్,గోలుసు పవన్, చిట్యాల రమేష్,కుమ్మరి వీరబాబు,కైలాసపు గోపి,సట్టు ఉపక్రాంత్, ఖమ్మం భారత్,కోడిరెక్కల శ్రీకాంత్, రాచకొండ అయ్యప్ప,కోప్పు సాయి షేక్.మహాబూబ్ పాషా, ఇర్ఫాన్,సైదు,అజ్జిత్, సురేష్,తదితరులు పాల్గొన్నారు..